# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 9** **సంచిక : 12**

ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోడర్ మార్కునంద్యాల | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| ఆశపడే ప్రాణాలను....... | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 9 |
| రాజులైన యాచక సమూహం | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు. | 12 |
| జూన్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| రోగాలపై విజయాన్నిచ్చిన.... | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 18 |
| పరిశుద్ధత | శ్రీమతి ఎ.నిర్మల మాథ్యూస్,ఒంగోలు. | 20 |
| **Building Material** | **Rudi Lock** | **21** |
| ఫ్లోరెన్స్ నైటెంగేల్ ...... | రెవ. కె.జె.డబ్ల్యు.జయకుమార్. నెల్లూరు | 22 |
| మార్గదర్శి | బ్రదర్. బి.యం.విజయం, బేస్తవారిపేట | 24 |
| ప్రయాణంలో ఓ మజిలి | రాజేంద్ర | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| యేసు ప్రభువు మాదిరి | బ్రదర్ . డి.ఎ.శామ్యూల్ శర్మ,నిడుబ్రోలు | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church
Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital
Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**

**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అకౌంట్ హోల్డర్: కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506**

సంపాదకీయం

# జీవనమంతయు...

అణచి - కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు.

అయిదు రొట్టెలను, రెండు చిన్న చేపలను ఒకటైనా తన కొరకు దాచుకొనక, ఉంచు కొనకుండా అణచి - కుదిలించి - దిగజారునట్లుగా ప్రభువుకు ఇచ్చాడు. పన్నెండు గంపల రొట్టెముక్కలు, చేపముక్కలు తనకు తర్వాత లభిస్తాయని చిన్నవానికి, వానిని ప్రభువు దగ్గరకు నడిపించిన అంద్రెయకు కూడ తెలియదు.

ఈ సృష్టి మొత్తం సైంటిఫిక్‌గాను, పద్ధతి ప్రకారముగాను, ప్రతి నిర్మాణానికి ఒక సూత్రమును దేవుడు ఏర్పరచాడు. అన్నిటి కంటే ప్రధమ సూత్రము ప్రేమ- ప్రేమ స్వార్ధపూరిత ప్రేమ, నిస్వార్ధమైన ప్రేమ. స్వార్ధమైన ప్రేమ దుఃఖములో ముగుస్తుంది. స్వార్ధరహితమైనది సమాధాన సంతోషములతో ముగుస్తుంది. స్వార్ధరహితమైన ప్రేమకు మూలము ప్రభువు.

అందుకే మొదట మనం దేవుని ప్రేమించాలి. హృదయముతోను, నీ పూర్ణమనస్సు తోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమించవలెనని దేవుని ఆజ్ఞ. ముందు నన్ను ప్రేమించు అని దేవుడు మనల్ని బలవంతము చేయుటలేదు. కాని దేవున్ని పైవిధముగా ప్రేమించినప్పుడు మాత్రమే - తర్వాత ఆజ్ఞ - నిన్ను వలే నీ పొరుగువాని ప్రేమించగలము.

ప్రేమకు నిదర్శనము ధాతృత్వము.

ధనాపేక్ష, విగ్రహారాధన, దేవునికి వ్యతిరేఖము. మనం ఇతరులకు ఇచ్చే పద్ధతిలోనే ఇతరులకు దేవున్ని చూపిస్తాము.

ధనము - ప్రపంచములో అన్నిటిని మనకాళ్ళ దగ్గరకు తీసికొనివస్తుంది. అందుకే మన దగ్గర ఉన్న దానిలో నుండి కొంత తీసి ఇతరులకు ఇవ్వవలసి వస్తే, లేక ఇతరులతో పంచుకోవలసి వస్తే, లేక దేవుని పేరు మీద చందాగా ఇవ్వవవలసి వస్తే ఎంతో ఆలోచిస్తాము. మనకు ఆ శ్రమలేకుండా యేసుప్రభువు మాటలను గుర్తుచేసుకొంటే మన సంగ్దిద్ధ స్థితి ఇట్టే మాయమవుతుంది. నిన్ను అడుగువాని కిమ్ము, నిన్ను అప్పు అడుగగోరువాని నుండి నీ మొఖము త్రిప్పుకొనవద్దు అంటే మనం మనల్ని అడిగే ప్రతివానికి ఇస్తే మన దగ్గర ఏముంటుంది? నేనున్నానుగా అంటాడు ప్రభువు.

అప్పు తీసికొనినవాడు డబ్బు ఎగవేస్తే అని మనం అంటే - నేనున్నానుగా అంటాడు ప్రభువు.

పై మాటలు దేవుని ప్రేమించేవాడే ఆచరించగలరు. ఆ ఆచరణ ద్వారా దీవెనలు పొందగలరు.

బీదల యెడల ధాతృత్వము చూపేవారు దేవునితో సత్స్ సంబంధాలు కలిగి ఉంటారు. ఎలా? బీదలను కటాక్షించువాడు ధన్యుడు ఆపత్కాల మందు యెహోవా వాని తప్పించును. మనుష్యులకు ఈ లోకంలో ఎన్నో ఆపదలు కలుగుతుంటాయి. అందరు తప్పించబడక పోవచ్చును. కాని దేవుని మాట విని - హృదయం విశాలపరచబడినవాడు ఆపదల నుండి తప్పించబడతాడు. ఇది నమ్మకమైన జీవిత భీమా కదా !

(సశేషం)

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 11

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

**కంచుకోట 22** :- 1965వ సంవత్సరము జూన్ మాసములో మేము పొద్దుటూరులోని రామేశ్వరమునకు సేవ చేయుటకు పంపబడితిమి. ఆ ప్రాంతము మేము ఇంతకు ముందు చూడలేదు. ప్రజలు క్రొత్తవారు. ఒకనాడు సంఘ పెద్దలు, హిందూసోదరులు మా ఇంటికి వచ్చి - మేమందరము బీదవాడైనను,అందరికి సహాయము చేసే వద్ది మునెయ్యగార్కి మా ఓట్లు వేస్తామని అందరము మాట ఇస్తిమి. శిథిలమైపోయిన మన ఆలయమునకు రూ.2000 సహాయము చేస్తామని సంఘపెద్దలు చెప్పిరి. అది నిజమేనని మునెయ్యగారు నాతో చెప్పిరి.

ఆ ప్రాంతమునకు ప్రాముఖ్యులై ఎమ్మెల్యే గాను, మునిసిపల్ చైర్మెన్‌గానూ ఉండి ఎక్కువ ప్రాముఖ్యత వహించిన శ్రీ ఎర్ర మునిరెడ్డిగారు, బుడ్డాయిపల్లెలో నున్న సంఘస్తులచే రూ.4000/- ఇచ్చి తాను నిలువబెట్టుచున్న మెంబరుకు ఓటువేయండి అని చెప్పి పంపిరి. అందుకు సంఘపెద్దలు మేము మాట ఇచ్చినామని ఒప్పుకోలేదు. రామేశ్వరపు సంఘపువారు బీదవారు వారికి డబ్బులు ఇచ్చి సంఘమునకు చెదరగొట్టవలెనని ప్రయత్నము చేసి వారు వద్దన్నను రహస్యంగా 5, 10రూ. బలవంతంగ వారికిచ్చుచు వచ్చిరి. కాని వారు ఆ విషయము నాతో చెప్పి - మేము మాట ఇచ్చిన మునెయ్యకే ఓటువేస్తామని చెప్పిరి.

ఓటువేసే దినమందు సుమారు 300 మంది ఒక్కరైన తప్పిపోకుండ వరుసగ క్రైస్తవపాటలు పాడుచు అందరము మునెయ్యగారికే ఓటుఇచ్చి వారిని మునిసిపల్ ఎన్నికలలో గెలిపించితిమి. అప్పటినుండి రామేశ్వరము సంఘము కంచుకోట. ఎవరు దానిని పడగొట్టలేరనేమాట ప్రొద్దుటూరుకంతా తెలిసిపోయినది. మునెయ్యగారు కూడ తమ మాట ప్రకారము రూ.2000 ఇచ్చి ఇతరులతోకూడ సహాయము చేయించిరి. మేము క్రొత్తగ వెళ్లినప్పటికిని సంఘస్తులనందిరిని ఒక్కత్రాటిమాద నడిపింపగలిగి అందరి గౌరవమునకు పాత్రులమైతిమి. మరుసటి సంవత్సరము పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేస్తున్న అడ్వకేటు సుబ్బారెడ్డిగారికి రామేశ్వరము సంఘపువారు ఓట్లువేసి గెలిపించవలెనని అడిగిరి. కంచుకోట అనే పేరుపొందిన రామేశ్వరపు వారందరు వారికే ఓటువేసి గెలిపించిరి. అప్పటినుండి రామేశ్వరపు సంఘపు వారిని, మమ్మును ఆ పట్టణములో గౌరవించుచుండిరి. దేవుని సహాయమువలెననే ఇలాంటి కార్యములు చేయగల్గితిమి. దేవునికి స్తోత్రములు. మేము మద్దతు ఇచ్చిన వ్యక్తి గెలిచినారు. ఒక్క ఓటు ప్రక్కగా పోలేదు. అందువలన మా సంఘమును కంచుకోట అని అన్నారు.

సంఘములోనే రాళ్ళు మలిచి కట్టువారుండిరి. వారు ఏడు దినములు పని చేసి కూలి వేసికొని ఒక దినము ఉచితంగా గుడి పనిముగింపు అయ్యేవరకు పనిచేసిరి. గోడలు కట్టిరి. చక్కగ మలచి ఎటువంటి లోపం లేకుండ అందంగా గోడలు కట్టిరి. ఇక క్రిందికి బండపరుపు, పై కప్పుకు రాళ్ళు కావాలి. ప్రొద్దుటూరికి 10 మైళ్ళ దూరంలో చిలకనూరు అను గ్రామమున్నది. అక్కడ క్రైస్తవసంఘ సభికులకు సొంతంగా రాళ్ళగనులున్నాయి. మా యౌవ్వనులు అక్కడికి వెళ్ళి సాయంకాలపు ఆరాధన అయిన తరువాత ఆలయమునకు బండపరుపు రాళ్ళు కావాలని అడిగినపుడు అందరూ 100,200,500,600లు చదరపు రాళ్ళు విరాళముగా ఇచ్చిరి.

ఇక దంతెలు, దూలములు కావాలి. సుమారు 10 దంతెలు, 2 దూలములు అవసరము. ఒక దంతె ఆ దినాల్లో రూ. 10/- ఒక్కొక్కటి, రెండు, మూడు దంతెలకు విరాళములిచ్చిరి.

డయాసిస్ వారు దేవాలయం కట్టుకొనే వారికి గోడలు పూర్తిగా కట్టుకొంటే కప్పుకొరకు సహాయం చేస్తారు. మేము గోడలుపూర్తి చేసి సహాయం కొరకు డయాసిస్‌కు మనవి చేసికొంటిమి. చర్చి బోర్డు కమిటివారు పూర్తి అయిన గోడలు చూచి ఎంతపని అయింది! ఆలయం ముగింపు

అగుటకు ఇంకా ఎంతకావాలి? ఎంత సహాయం ఇయ్యవచ్చు? అని సిఫారసు చేశారు. మరుసటి దినమే చర్చి బోర్డు మెంబర్లు ఇద్దరు ఆలయపుగోడలు చూచుటకు వస్తున్నారని నాకు జాబు చేరింది. మందిరము కట్టుటకు అవసరమైన బంకమట్టి కొరకు మందిరము లోపట, వెలపట త్రవ్వి గోతులు తీసియుండిరి. ఆ గోతులు పూడ్చివేయుటకు కొన్ని లారీల ఇసుక అవసరం. మందిరము ప్రక్కనే ఇసుక తిప్పలున్నవి. మరసటి వేకువజామున మగవారు, ఆడవారు యౌవ్వనులు అందరు లేచి తట్టలు, బుట్టలు, పారలు, తెచ్చి ఉదయము 7గంటలలోపుగా సుమారు 10 లారీల ఇసుకను మోసి గోతులు నింపిరి. ఈ పని ఎంతో ఉత్సాహంగా జరిగినది. దేవునికి స్తోత్రములు. చర్చి బోర్డు మెంబర్లు జరిగిన పని చూచి చాలా సంతోషించి రూ. 300/- సహాయము ఇవ్వవలెనని దయాసిస్‌కు సిఫారసు చేసిరి.

## 23. అయ్యా, ఇనుప గరండాలు వెయ్యండి.

ఎక్కడ చూచినా, ఎన్ని డిపోలలో వెతికినా మందిరమునకు సరిపోయే దూలాలు దొరకలేదు. కర్నూలు కడప జిల్లాలలోని చెక్క సామానులుండే డిపోలన్నియు చూచి ఏమిచేయాలని ఆలోచించుకొంటిమి. లోపల రాతి స్తంభములు కట్టించాలని కొందరు సలహా ఇచ్చియుండిరి. కాని అది బాగుండదని మరికొందరనిరి. ఆ మందిరపు గోడలు చూచి సుబ్బారెడ్డి అను ఒక పెద్దవారు, అయ్యా ఇంత మంచిగోడలుగల మందిరానికి ఇనుప గరండాలు వేయండి. చెక్కదూలము విరిగిపోతే ఈ బీదవారు తిరిగి కట్టుకోలేరు, చేసిన పని అంతా వ్యర్ధం అవుతుందన్నారు. ఆ దినాల్లో ఇనుప గరండాలు దొరకడము కష్టము. అంతే కాకుండ వాటిని కొనే ద్రవ్యము లేదు. ఏమి చేయాలి? దేవుని మీద భారము వేసికొని అనేక మందిరములకు ఉదారంగా విరాళము ఇచ్చే యన్. హన్నమ్మగారికి ఈ విషయము చెప్పగానే వారు ఎంతో కుతూహలంతో బాబుగారు రెండు గరండాలకు నేను విరాళము ఇస్తానని వెంటనే వారు రూ. 500/-లు ఇచ్చిరి. దేవునికి స్తోత్రములు. వెంటనే నంద్యాలకు వెళ్ళి ఇనుపగరండాలు కొంటిమి. అంతటితో మాపని ముగియలేదు. సైజు ప్రకారం తయారుచేసిన 50 ఇనుపమద్ది దంతెలు కావలసి యుండినది. ఒక్కొక్క దంతె రూ. 10/- మా అభిమానులు, ఉద్యోగస్తులు ఒకటి రెండు దంతెలకు విరాళముల ద్వారా దంతెలు పోగుచేసికొన్నాము. బాలసుందరము అను క్రైస్తవ కార్‌పెంటర్ కూలి తీసుకోకుండా దంతెలన్నియు అమర్చినారు. దేవుని దయవల్ల ప్రార్థనామందిరము ఇట్లు తయారయింది. దేవునికి స్తోత్రము. ఈ ఆలయం ప్రతిష్ఠించే దినాన అనేకులు వచ్చి యుండిరి. రెవ. సి. యస్. సుందరేషన్ తండ్రిగారు ప్రతిష్ఠించిరి. తరువాత బహిరంగ సభ జరిగింది. దానికి మున్సిపల్ కమీషనర్ శ్రీ విలియం అధ్యక్షులు. వారు నాతో అయ్యా! ఈ ఆలయమునకు కరెంటు కనెక్షన్ ఉందా అన్నారు. ఇంకా వేయలేదండి అని అన్నాను. వారు నవ్వి నేను వేయిస్తానని, సంతోషంతో ఒప్పుకొని వెంటనే వేయించిరి. దేవునికి స్తోత్రములు.

## 24. మేము భిక్షగాండ్రము కాదు.

రామేశ్వరములో స్త్రీలు చక్కగా కీర్తనలు పాడగలరు. వారు ప్రతిరోజు సాయంత్రము 7 గంటలకు ఒక పెట్రోమ్యాక్స్‌లైటు తీసికొని ప్రొద్దుటూరులోని వీధులలో పాటలు పాడుచు ఆలయంకొరకు చందాలు పోగుచేయుచుండిరి. ప్రొద్దుటూరు చాలా పెద్దపట్టణము. వ్యాపారస్థులు, మిల్లు ఓనర్లు, లారీలు, బస్సులు, సినిమా థియేటర్లు గల ధనికులనేకులున్నారు. ఎక్కువగా బంగారు, బట్టల, సరకుల వ్యాపారస్థులనేకులున్నారు. వీరి పాటలు విన్నవారనేకులు, తమ వీధికి కూడా రండని పిలిచేవారు. ఎవరయినా పావల, అర్ధరూపాయలు ఇస్తే అయ్యా! మేము భిక్షగాండ్రము కాదు. దేవుని మందిరానికి చందాల కోసం వచ్చినాము. ఒక రూపాయకు తక్కువ పుచ్చుకోమన్నారు. అనేకులు ఆమాటలు విని ధారాళంగా చందాలు ఇచ్చారు. లైటు ఆరిపోతే ఆ వీధుల్లో వారే నూనె పోసి లైటు అంటించి ఇచ్చేవారు. ప్రతి వీధి తిరిగి పాటలు పాడి సుమారు రూ. 400/-లు ఆలయం కోసం ఈ స్త్రీలు పోగుచేసి, అంతేకాకుండ భజన కీర్తనలు, యేసుప్రభువును గురించిన పాటలు ఆ పెద్ద పట్టణములో ప్రతి వీధిలో పాడి ప్రభువుకు సాక్ష్యమిచ్చిరి.

**(సశేషం)**

**సీరియల్**

# ప్రజాపతి బలియాగం



రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

ఆ తర్వాత యేసు ఆమెతో నీ పాపములు క్షమించపడ్డాయి. నీ విశ్వాసమే నిన్ను రక్షించింది - శాంతముగా వెళ్ళు అన్నాడు. యేసు యొక్క కనికరము, క్షమాపణ ఆమెకు దొరికింది. **లూకా 7 : 36.**

మన పాపములను మనము ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి, సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము మరియు ఆయన వాక్యము మనలో ఉండదు. **1యోహాను 1 : 9 - 10.**

### పోషించగల దేవుడు (సమస్త జీవులను) అయిదు రొట్టెలు, రెండుచేపలు - అయిదువేలమంది :-

యేసుప్రభువు యొద్దకు జనులు తమ వ్యాధి బాధలనుండియు, దుష్టశక్తులనుండియు, అంగహీనతల నుండియు, తాము స్వస్థత నొందుటకును, విడుదల పొందుటకును, అంగహీనతల నుండి బాగుపడుటకును గుంపులు గుంపులుగా వచ్చుచుండెడివారు. ఒక్కొక్క పర్యాయము 2,3 దినముల వరకు ఆయన యొద్దనే యుండిపోయెడివారు. ప్రభువు వారి అవసరతలను ఎరిగిన వాడు కనుక వారి అవసరతలు తీర్చుచుండెను. ఒకసారి జనులు మూడురోజులు ఉండినారు. వారిని వారి గ్రామములకు పంపివేయు సమయమున దారిలో మూర్ఛ పోవుదురని ఎరిగి శిష్యులతో వారికి మీరు భోజనము పెట్టుడని చెప్పినపుడు శిష్యులు ఇంత మందికి ఈ అరణ్యములో ఎక్కడి నుండి రొట్టెలు తెచ్చి పెట్టగలమనిరి. ప్రభువు మీయొద్ద ఎన్ని రొట్టెలున్నవి అని అడిగారు. పేతురు తమ్ముడు అంద్రెయ ఒక చిన్నవాని దగ్గర అయిదు రొట్టెలు రెండు చిన్న చేపలున్నవి ఇంత మందికి ఇవి యేమాత్రమని ఆయనతో అనగా యేసు జనులను కూర్చుండబెట్టుడని చెప్పెను. ఆ చోట చాలా పచ్చికయుండెను. లెక్కకు ఇంచుమించు 5000 వేల మంది పురుషులు కూర్చుండిరి. యేసు ఆ రొట్టెలు పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి శిష్యులతో వడ్డించుడని చెప్పగా వారు వడ్డించిరి. అలాగున చేపలు కూడా వారికి ఇష్టమైనంత మట్టుకు వడ్డించిరి. వారు తృప్తిగా తిన్న తరువాత మిగిలిన ముక్కలను ప్రోగుచేయుడని శిష్యులతో చెప్పగా శిష్యులు ప్రోగు చేసిన ముక్కలు 12 గంపలాయెను. అక్కడి జనులు ఈ సూచన క్రియను చూచి నిజముగా ఈలోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకొనిరి. యోహాను 6 : 2 - 14. అందువలన నేను మీతో చెప్పునదేమనగా ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించు కొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి. **ఆహారము కంటే ప్రాణమును, వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా?** ఆకాశ పక్షులను చూడుడి అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు. అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు. మీరు వాటికంటే శ్రేష్ఠులు కారా! ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదుకుడి అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. **మత్తయి 6 : 25, 26.32 - 33**

### ఆకలి తీర్చగల దేవుడు (ఏడు రొట్టెలు, కొన్ని చేపలు, 4 వేల మంది) :-

మరొకసారి యేసు దగ్గరకు కొన్నివేల మంది వ్యాధులను, రోగములను, దుష్ట శక్తుల బాధలను, అంగ వైకల్యములను బాగుచేసికొనుటకు వచ్చియుండిరి. ప్రభువు వారిని కూడా తమ ఊర్లకు పస్తుగా పంపక ఏడు రొట్టెలు, కొన్ని చేపలను తన చేతులనెత్తుకొని వాటిని ఆశీర్వదించి కృతజ్ఞతాస్తుతులు చెల్లించి శిష్యులకిచ్చి వారిచేత వడ్డింప జేసిరి. ఇంచుమించు 4000 మంది తృప్తిగా భుజించిరి.

యేసు చెప్పినట్లు శిష్యులు వాటిని ప్రోగుచేయగా ఏడు గంపల నిండా ఎత్తిరి. యేసు అద్భుతకరుడు, ఆశ్చర్య కరుడైన దేవదేవుడు మార్కు 8 . ప్రియుడా నీ పొలములో ఎంత విత్తుచున్నావు, ఎంత పంట కూర్చుకొనుచున్నావు, కొద్దిగా విత్తుచున్నావు, ఎక్కువ కోరుకొనుచున్నావు. దేవుడిచ్చు ఫలితం. ఆయనకు అన్ని సాధ్యములే.

ఏలియా ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవము తోడు నామాట ప్రకారము గాక! ఈ సంవత్సరములలో మంచైనను, వర్షమైనను పడదని ప్రకటించెను. పిమ్మట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై నీవు ఇచ్చటి నుండి తూర్పు వైపునకుపోయి యోర్దానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర దాగియుండుము. ఆ వాగు నీరు నీవు త్రాగుదువు, అచ్చటికి నీకు ఆహారము తెచ్చునట్లు నేను కాకోలములకు ఆజ్ఞాపించితినని అతనికి తెలియజేయగా అతడు పోయి యెహోవా సెలవు చొప్పున యోర్దానునకు ఎదురుగా నున్న కెరీతు వాగు దగ్గర నివాసము చేసెను. అక్కడ కాకోలములు, ఉదయమందు రొట్టెను, మాంసమును అస్తమయమందు రొట్టెను, మాంసమును అతని యొద్దకు తీసికొని వచ్చుచుండెను. అతడు ఆ నీరు త్రాగుచు వచ్చెను. **1 రాజులు 17 : 1-6.**

**"మరణము మీద యేసుకు అధికారము కలదు"**

**మాట మాత్రము సెలవిచ్చుటతో వ్యాధి నివారణమగుట:-**

శతాధిపతి దాసుని స్వస్థపరుచుట. శతాధిపతికి ప్రియుడైన దాసుడుండెను. అతడు రోగియై చావసిద్ధమై యుండెను. ఆయన యేసును గూర్చి విని తన దాసుని స్వస్థపరచవలెనని ఆయనను వేడుకొనుటకు తన స్నేహితులైన యూదా పెద్దలను పంపెను. వారు పోయి మీ వలన మేలుపొందుటకు శతాధిపతి యోగ్యుడు. అతను మన జనులను ప్రేమించి సమాజమందిరము నిర్మించెనని మిక్కిలి బతిమాలుకొనిరి. యేసు వారితో కూడా వెళ్ళెను. యేసు ఇంటికి సమీపములో నుండగానే శతాధిపతి తన స్నేహితులతో మీరు ఆయన యొద్దకుపోయి ప్రభువా మీరు శ్రమపుచ్చుకొనవద్దు. నీవు నా ఇంటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడనుకాను. అందుచేత నీ యొద్దకు వచ్చుటకు పాత్రుడనని నేను ఎంచుకొనలేదు. అయితే మాట మాత్రము సెలవిమ్ము అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును. యేసు ఈ మాటలు విని అతని గూర్చి ఆశ్చర్యపడి తన వెంట వచ్చుచున్న జన సమూహమువైపు తిరిగి - ఇశ్రాయేలులో నైనను ఇంత గొప్ప విశ్వాసము నేను చూడలేదని మీతో చెప్పుచున్నాననెను. పంపబడినవారు ఇంటికి తిరిగి వచ్చి ఆ దాసుడు స్వస్థుడైయుండుట కనుగొనిరి. అన్యుడైన ఆ శతాధిపతి యొక్క నమ్మకమును బట్టి దాసుడు వ్యాధి నుండి బాగుపడెను. మట్టితో మానవుని నిర్మించి ప్రాణము, ఆత్మను ప్రసాధించిన దేవుడు యేసు. **ఆది 2 : 7.** నమ్మదగిన దేవుడు.

**సమాజ మందిరపు అధికారి కుమార్తెను మరణము నుండి కాపాడుట :-**

సమాజ మందిరపు అధికారి వచ్చి యేసుకు మ్రొక్కి నా కుమార్తె ఇప్పుడే చనిపోయినది. అయినను నీ చెయ్యి ఆమె మీద ఉంచుము. ఆమె బ్రతుకుననెను యేసు లేచి అతని వెంట వచ్చెను. శిష్యులు కూడా వెళ్ళిరి. అంతలో యేసు అధికారి ఇంటికి వచ్చి పిల్లనగ్రోవి వాయించువారిని, గొల్లు చేయుచుండు ఆ జనసమూహమును చూచి స్థలమియ్యుడి. ఆ చిన్నది నిద్రించుచున్నదే గాని చనిపోలేదని వారితో చెప్పగా వారాయనను అపహరించిరి. కాని భయపడకుము, నమ్మికము మాత్రము ఉంచుము. అని అధికారితో చెప్పి పేతురు, యాకోబు, యోహాను అను శిష్యులను తప్ప మరి ఎవరినైనను తన వెంట రానీయక ఆ చిన్నది పరుండియున్న గదిలోనికి పోయి చిన్నదాని చేయి పట్టి **"తలితా కుమీ"** అని ఆమెతో చెప్పెను. ఆ మాటకు చిన్నదానా లెమ్మని నీతో చెప్పుచున్నాని అర్థము. వెంటనే ఆ చిన్నది లేచి నడువసాగెను. ఆమె 12 సం॥ల వయసు కలది వెంటనే వారు విస్మయమొందిరి. జరిగినది ఎవరికిని తెలియకూడదని గట్టిగా ఆజ్ఞాపించి ఆమెకు ఆహారము పెట్టుడని చెప్పెను. **మార్కు 5 : 35.** యేసు నేనే జీవమును (ప్రాణము) **యోహాను 14 : 6.**

**(సశేషం)**

శిక్షణ పొందండి ! | దైవజనులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి | శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

## మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

**'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?**
**ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'**
**రోమా 10:14**

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)

2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

**వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.**

**భోజనము, వసతి :** ఉచితం; **బోధనా భాష :** తెలుగు

స్త్రీలకు ప్రత్యేక వసతి

### ప్రత్యేకతలు

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

ఏప్రియల్ 12 నుండి మే 21 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.

**అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది :**
**2010 జూన్ 10**




వివరములకు :
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847

**సాక్ష్యము**

# ఆశపడే ప్రాణాలను తృప్తిపరచిన దేవుడు

**సువార్తకేరీ.** క్రిస్టియన్ పేట. కావలి.

నేను టీచర్ ట్రైనింగ్ అయ్యాక విశ్వకవి విద్యానికేతన్ స్కూల్‌లో క్రిస్టియానాతో కలసి 1year జాబు చేశాను. మీ మిద్దరమే 5 క్లాస్‌లకి అన్ని సబ్జెక్ట్స్ చెప్పేవారము. క్రిస్టి రూ 100/– ఇచ్చేది. అది నాకు సరిపోయేది కాదు. నాకు st. ann's ఇంగ్లీషు మీడియంలో జాబు చేయాలని వ్యాన్‌లో ఎక్కివెళ్ళాలని చాలా ఆశవుండేది.


మా అమ్మ చనిపోయాక మా నాన్న మమ్ములను మా పెద్ద అంకుల్ వాళ్ళ దగ్గర కావలిలో ఉంచారు. మా నాన్న మాత్రం cement factory లో store keeper గా జాబు చేస్తూ మా పోషణ నిమిత్తం, అవసరాల నిమిత్తం కొంత డబ్బు మా అంకులుకు పంపేవారు. ఒక సాయంత్రం నేను, మా అంకుల్ పిల్లలు వాళ్ళ ఇంటి ముందు పోసిన ఇసుకలో కూర్చొని పిచ్చాపాటి మాట్లాడుకుంటూవున్నాం. రోడ్డు మీద ann's వ్యాన్ వెళ్ళుతుంది. నేను ఆ వ్యాన్ చూచి మా చెల్లెళ్ళతో ఈ వ్యాన్‌లో నేను రోజు స్కూల్‌కి వెళ్ళి జాబు చేసి సాయంత్రం వస్తాను అన్ని అన్నాను. ఒక్క వారం కాక ముందే మా అంకుల్ వచ్చి అరే చిట్టోడా! నీ సర్టిఫికేట్స్ అన్ని రెడీ చేసిపెట్టు రేపు నిన్ను ann's హెచ్.యం. గారు ఇంటర్యూకి రమ్మన్నారు అని చెప్పారు. సెలక్ట్ అయ్యాను. ఆ స్కూల్‌లో 5 సం॥ చేశాను. తరువాత జాబు వస్తే హెచ్.యం. గారిని రిక్వెస్ట్ చేసి వచ్చేశాను. నన్ను అక్కడే చేయమని హెచ్.యం. హృదయమేరిగారు చాలా బ్రతిమిలాడారు. Govt జాబు pentionable జాబు కనుక ఉండనని చెప్పాను. వాళ్ళు మంచి జీతం ఇస్తామన్నారు. 5 సం॥ చేసి వచ్చేశాను. మా స్వంత చెల్లి, మా అంకుల్ కుమార్తెలు ముగ్గురు,నేను వచ్చాక జాబు చేశారు. గాని, నేను ఉన్నంత లాంగ్ period ఎవరూ ఉండలేకపోయారు. ఇదంతా నా గొప్పతనం కాదు నా దేవుని మహాకృపా కనికరాలు నా పట్ల ఉన్నాయని విశ్వసిస్తూ నా దేవునికి నిండు కృతజ్ఞతాస్తుతులు, స్తోత్రములు చెల్లించాను. st. ann's ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జాబు చెయ్యటం వలన ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. నా జాబులో నా కంటే Education లో యమ్.ఎ. డిగ్రీలు ఉన్న వాళ్ళను ముగ్గురిని నాకు అసిస్టెంట్‌గా వేశారు. వాళ్ళు నా దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నామని సాక్షం మిచ్చారు. ఆ village లో హెచ్.యం. గా జాబు చేస్తూ ఏ ఇబ్బందులూ పడకుండా ఏ అధికారి దగ్గర చేతులు కట్టుకొని (సార్ నన్ను క్షమించండి) ఇంక ఎప్పుడు ఈ తప్పు చేయను అని ఎప్పుడూ చెప్పలేదు. అంటే అది నా గొప్పతనం, జ్ఞానంకాదు. నా దేవాది దేవుని మహాకృప, ఆయన ప్రేమ, దయా, కనికరాలు నాతో ఉన్నాయని నమ్ముతున్నాను. ఆమేన్! దేవునికే మహిమ కలుగును గాక!

**(సశేషం)**




**ప్రతి నెల రెండవ శుక్రవారము**

**రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు**



**సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును**

**స్థలము** : యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రేయర్ హాల్ దగ్గర,
ప్రార్థన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు – 523 001

**మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు చేయబడును.**

**రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.**

**సెల్: 99088 22 365**

కుర్చీ చెప్పిన చర్చీ కథలు. 3

# రాజులైన యాచక సమూహం

ఆ రోజు ఆదివారం, ఉదయం ఎనిమిది గంటల సమయం. నా కోసం ఎవరో వచ్చారంటూ మా పాప చెప్పడంతో వరండాలోకి వచ్చాను. సంచీలు భుజాలకు వ్రేలాడుతూ "వందనాలండీ!" అన్నారు వారిరువురు. "వందనాలు బ్రదర్స్! రండి కూర్చోండి" అన్నాను. ఆ సోదరులిద్దరూ మా ఇంటికి కాస్త దగ్గరగా ఉన్న ఒకానొక ప్రార్ధనా మందిరం పెద్దలు. వారిని వారు పరిచయం చేసుకుని నేను ఆ ఊరు రావడం తమకెంతో సంతోషాన్ని కల్గించిందని చెబుతూ మెల్లగా నేను హాజరౌతున్న సంఘ కాపరి గురించి చెప్పడం మొదలెట్టేరు. మొత్తానికి సారాశం ఏమంటే మేము వెళుతున్న చర్చి పాస్టరు వ్యక్తిగత సాక్ష్యం మంచిది కాదని, ఆయన డబ్బు మనిషని ,సరైన వాక్యక్రమం సంఘంలో లేదని ఏకరువు పట్టేరు. ఆ కారణంగా మేము అక్కడికి వెళ్ళడం మా ఆత్మీయ జీవితానికి మంచిదికాదని తమ సంఘం వాక్యక్రమంలో నడుస్తోందని మేము వారి సంఘానికే రావాలని నర్మగర్భంగా హితోపదేశం చేసి ముగించారు.

మా ఆవిడ తెచ్చిన కాఫీ సేవనంతో వారి సంభాషణలకు తెరపడడం పెద్దలిద్దరూ సెలవు తీసుకోవడం జరిగిపోయింది. ఇది నాకు కొత్తేమీ కాదు. ఈ దైవజనులు తమ సువార్త వలలన్ని చేబూని రక్షణలేని ఆత్మల్ని పట్టరు గాక పట్టరు. ప్రక్కవారి అక్వేరియంలోని చేపల్ని తెచ్చి తమ అక్వేరియంలో విడవాలని తెగ ఆశపడుతుంటారు. మనుష్యుల్ని పట్టే ఈ జాలరులు లోకం అనే సముద్రం కేసి నడిస్తే ఎంత బాగుణ్ను.

ఇలా ఆలోచిస్తూ ఉండగా "చర్చికి సిద్ధపడరా! ఏమిటి?" అని మా ఆవిడ ప్రశ్నించడంతో "ఆ!ఆ! వెళ్దాం" అంటూ కర్తవ్యంలోనికి వెళ్ళిపోయాను. ఒక గంట వ్యవధిలో మేం అందరం చర్చి ప్రాంగణం చేరుకున్నాం. పాస్టరుగారి కుటుంబాన్ని ఓమారు పలుకరించి చర్చిలోనికి దారితీశాం. లోనికి వెళ్ళగానే నేను కూర్చునే ఆ చెక్క కుర్చీలో ఎవరో ఒక పిల్లవాడు కూర్చుని కన్పించాడు. అరెరె! ఎలా అనుకుంటూ ఆ అబ్బాయికి నచ్చచెప్పి అతగాణ్ణి ముందు వరుసలోనికి పంపించి నేను ఆ చెక్క కుర్చీలో సర్దుకున్నాను. "హలో! మిత్రమా! నీ శ్రద్ధకు థాంక్స్!" అంది ....కుర్చీ కిలకిల నవ్వేస్తూ.

"లేకుంటే నీ కథ మిస్సవ్వనూ!" అన్నాను.

"ఏమిటి ఈ వారం సంగతులు" అడిగింది కుర్చీ.

కొత్త సంగతులు ఏమి లేవంటూనే ఆ రోజు ఉదయం జరిగిన సంఘటన గురించి చెప్పాను కుర్చీతో అంతా విని .......కుర్చీ చెప్పడం మొదలెట్టింది...........

"మిత్రమా! అదలా ఉంచితే ఈ మధ్య కొందరు సంఘ కాపరులు పెద్దల్లో కూడా సుఖాసక్తి, ధనాపేక్ష, లోకాశలు పెరుగుతున్నాయి. ప్రకటన గ్రంధంలో ఎఫెసు సంఘంలా మొదటి ప్రేమను విడిచిపెట్టిన వైనం ఎందరిలోనో చూశాను.

ఒక "ప్రార్ధన మందిరపు పెద్ద" కథ చెబుతాను విను. ఆయన రక్షించబడిన కొత్తలో ఆత్మలో తీవ్రత కలిగినవాడు. ప్రభువు పిలుపు మేరకు ఆ ఊరి చివర కొంత భూమి సంపాదించి అందులో ఒక చిన్న మందిరాన్ని ఏర్పరచి సేవ ప్రారంభించాడు. పరిచర్య నిమిత్తం సమస్తాన్ని పొదులుకుని వచ్చినవాడు నిగర్వి, నిరాండబరుడు, జగడమాడనివాడు.

ఆయనకు దేవుడిచ్చిన తోడు అయిన శ్రీమతి కూడా ఆయన బాటలో నడిచేది. కొన్నేళ్ళు గడిచాయి. సంఘం క్రమంగా పెరిగింది. అన్ని వర్గాలకు చెందిన కుటుంబాలతో సంఘం నిండిపోయినది. సంఘం ఆదాయమూ పెరిగింది. అయితే ఆ తర్వాత క్రమంగా

సువార్త ప్రకటనా భారం సంఘ పెద్దలో తగ్గిపోసాగింది. అన్నాళ్ళూ వీధుల్లో వాడల్లో జరిగించిన బహిరంగ సువార్త పట్ల ఆసక్తి సన్నగిల్లింది. అక్కడితో ఆగిపోతే ఫర్వాలేదు. మందిరపు పెద్దగారు, వారి సతీమణి తమ సంఘంలోని ఉద్యోగస్థులతో పోల్చుకుని వారి ఇళ్ళల్లో ఉండే ప్రతి ఆధునిక సౌకర్యం తమకు ఉండాలని ఆశించసాగేరు. సంఘ పెద్దే సరికొత్త గెహజీగా మార్పుచెందాడు.

అయ్యగారు, అమ్మగారు సంఘస్థుల గృహ సందర్శనాల్లో తమకు టెలిఫోన్ కావాలని ప్రార్థించమనేవారు, అంటే మరో అర్థంలో సహాయపడమని తెలుపడం, దేవుడు ఆ కార్యాన్ని నెరవేర్చడానికి మీ కుటుంబాన్ని తమకు చూపాడని చెప్పసాగారు. అలాగే తమకు హైక్వాలిటీ డబుల్ సిలిండర్ గ్యాస్ స్టౌవ్ సదుపాయం ఉండాలని, ఫ్రిజ్ కావాలని, కూలర్ కావాలని, ఒక గది ఏ.సి. చేయించాలని, సువార్త కోసం ఒక కారు కావాలని కోరికల లిస్టుతో ముందుకు రావడంతో సంఘస్తులు బెంబేలు పడిపోయారు. అందేమంటే తాము రాజులైన యాజక సమూహమని తమ తండ్రి ధనవంతుడని ఆయన తన బిడ్డల్ని ఆస్తిపరులుగా చేస్తాడని వాక్యాధారాలు చూపించేవారు.

దానితో సంఘం పలుచబడిపోయింది. ఉద్యోగస్థులంతా ఒక్కరొక్కరే ప్రక్క సంఘాల్లోనికి జారిపోవడం జరిగింది. సంఘస్థులు జారిపోవడం జరిగింది. సంఘస్థులు అలా జారిపోవడానికి ఇతర సంఘాల కాపరులే కారణమని మందిరం పెద్ద వారిపై బహిరంగ యుద్ధం ప్రకటించాడు. సంఘస్థులకు దాతృత్వం లేదని విమర్శించడం మొదలు పెట్టాడు.

మనం మన ప్రతి అవసరానికి దేవుడిపై ఆధారపడాలిగాని వ్యక్తులపై ఆధారపడొచ్చా? దేవుడు కొందరిని భౌతిక విషయాలలో కూడా ఆశీర్వదించవచ్చు. అందులో తప్పేమీ లేదు. అయితే మనమే శరీరాశ, నేత్రాశ, జీవపు డంబాల్లో పడిపోయి వాటిని ఆశీర్వాదాలుగా భావించడం ఎంత పొరబాటు అంది కుర్చీ.

"కుర్చీ! ఓ మాట చెప్పనా? ఆ మధ్య నేను ఒక సంస్థ వారి జాతీయ కన్వెన్షన్‌కు హాజరయ్యాను. ఆ సంస్థ అనేకమంది మిషనరీలను సువార్త ప్రకటన నిమిత్తం గిరిజనుల మధ్యకు పంపిస్తూ ఉంది. వారిలో కొందరి సాక్ష్యాన్ని విన్నాను. వారు తమ ఉన్నత విద్యల్ని గొప్ప గొప్ప ఉద్యోగాల్ని వొదులుకుని ఏ సౌకర్యాలు సదుపాయాలు లేని కుగ్రామాలకు అడవులకు వెళ్ళి పరిచర్య సాగిస్తున్నారు. నిజంగా వారిది ఎంత త్యాగంతో కూడిన సమర్పణ.

అలాంటపుడు మందిరం పెద్దగారు భౌతికమైన వాటి కొరకు పరిచర్యను నిర్లక్ష్యపెట్టి లోకాశల వెంట వెళ్ళడం బాగోలేదు అన్నాను. ఒక మాట బైబిల్‌లోంచి గుర్తు చేస్తా విను అంది కుర్చీ.

మనప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక! ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. అని ఎఫెసీయులకు పౌలు వ్రాస్తూ ఉండగా ఆత్మ సంబంధమైన ఆశీర్వాదాల్ని విడిచి లోక సంబంధమైన ఆశీర్వాదాల కొరకు పట్టుపట్టడం ఎంత వరకు సబబు? సమస్తాన్ని విడిచిపెట్టి ఆయన్ని వెంబడించాల్సిన మనం ఆయన్ని ప్రక్కన పెట్టి సమస్తాన్ని కోరుకోవడం ఏం ధర్మం! ఆయన ఇచ్చిన దానితో సంతృప్తి చెందక మరింతగా ఆశించడం ఏం క్రమం! అంది కుర్చీ.

"ఇంతకూ ఆ మందిరం పెద్దకు కారు గట్రా లభించాయా?" అడిగాను.

"ఇదిగో ఫలానా నెంబరు గల కారును ప్రభువు ఇవ్వబోతున్నాడని చెప్పిన ఆయన అవసరాల నిమిత్తం తన పాత మోపెడ్ అమ్ముకున్నాడు" అంటూ నిట్టూర్పు విడిచింది కుర్చీ.

అంతలో ఆరాధన మొదలు కావడంతో కుర్చీతో సంభాషణ ముగించి ప్రారంభ కీర్తనతో శృతి కలిపాను.

**(సమాప్తం)**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

తండ్రి దూరముగానున్నను బిడ్డలను భక్తిలోను, మంచి క్రమశిక్షణలోను పెంచిన ఆదర్శ గృహిణి మేరీ హయ్యరు. దేవుని చిత్తమేదో గ్రహించి పనిచేయమని చిరునవ్వుతో భర్తకు సలహాయిచ్చేది. ఆమెకు బిడ్డలయెడల అపారమైన ప్రేమ - వారి అవసరములను మంచి ఓర్పుతోను, నేర్పుతోను తీర్చుచుండేది. పొదుపుగా జీవితం సాగించి, ఆర్థిక ఇబ్బందులను అధిగమించినది.

అల్లేఘని పర్వత ప్రాంతములోని జర్మనులకు వాక్య పరిచర్య చేయుటకై భార్యను, బిడ్డలను వదలి వెళ్ళినాడు. దారిలోనున్న మకుంగీ పట్టణస్థులు వారి సంఘములో వాక్యమును బోధించమని కోరినారు. దానికి అంగీకరించిన హయ్యరు వారి దేవాలయములో ప్రసంగించినాడు. అయితే ఆ ప్రసంగము వారికి నచ్చలేదు. కారణమేమనగా వారికి జర్మనీలో చదివినవాడు, జర్మనులు జుట్టు దువ్వుకునే విధానము నచ్చదు. పైగా అతడు ఏ వాక్యభాగముపై ప్రసంగించనున్నాడో తెలుపలేదనియు, మూల వాక్యముపై బోధించలేదని విమర్శించారు. వారి పెదవి విరుపులు హయ్యరుపై ఎట్టి ప్రభావమును చూపలేకపోయినను, తన జీవిత గమ్యాన్ని మార్చివేసినది.

సంఘ పరిచర్యలో మొదట డీకనుగా ప్రవేశించిన హయ్యరు, పాస్టరుగా గొప్ప సేవచేశాడు. మొదట కాలినడకతో ప్రయాణించి, తరువాత గుఱ్ఱము మీద ప్రయాణించి సువార్త దండయాత్రను సాగించినాడు. అమెరికా పశ్చిమ ప్రాంతంలో సుమారు 5,600 మైళ్ళు ప్రయాణించి, సువార్తను ప్రకటించుచూ, పరిశుద్ధ సంస్కారము నాచరించినాడు. 8 సంఘములకు కాపరిగా పని చేశాడు. ఇతని ప్రబోధముల ద్వారా 81 మంది బాప్తిస్మములు తీసికొనిరి. 87 మందికి నిర్ధారణ ఇచ్చినాడు. అలుపెరుగక సేవ చేయుచున్న భర్తకు మేరీ ఎంతో సహాయకారిగ ఉండేది. ఒక వైపు బిడ్డల పోషణచూస్తు మరియొక వైపు భర్తకు చేదోడు వాదోడుగా ఉండేది మేరీ. "జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టును" (సామెతలు 14:1) సువార్త బోధించుటకు వెళ్ళిన హయ్యరు కొన్ని దినములు, వారములైనా యింటికి తిరిగి వచ్చేవాడు కాదు. భర్త ఎన్ని దినాలు, వారాలు యింటిలో లేకపోయినా సమస్తమును చక్కదిద్దుకొన్న ధీరురాలు మేరీ. బిడ్డలను పెట్టుకొని ఎంతో ధైర్యముగా ఉండేది. అంత మాత్రమే కాదు, ఇరుగు పొరుగు వారికి వాక్యమును బోధించేది. స్త్రీల సమాజములను నడిపించేది. సేవలో తన భర్తతో పాటు తన వంతు పాత్రను పోషించిన జీవితభాగస్వామి ఆమె.

క్రీ.శ. 1830లో హయ్యరు సండేస్కూలు మిషనెరీగా నియమింపబడెను. అనేక గురుమండలము (పేరిష్)లను పరామర్శించాలి, పిల్లలలో ఆసక్తిని పెంచి, సండేస్కూళ్ళను స్థాపించాలి. ఇప్పుడు రోజులు, వారములు కాదు నెలలతరబడి యింటికి దూరమౌతున్నాడు. సువార్త భారము కలిగిన హయ్యరు సువార్తను ప్రకటించకపోతే తనకు శ్రమ అనుకొన్నాడు. (1 కొరింథి 9 : 16) అహర్నిశలు ప్రయాసపడుతూ, ఒక దశాబ్ధికాలములో (1830 - 1840) సండేస్కూలు విద్యార్థుల సంఖ్యను, ఉపాధ్యాయుల సంఖ్యను వృద్ధిచేశాడు. 1831 నాటి అమెరికన్ సండేస్కూలు యూనియన్ నివేదిక ప్రకారము 70,000 ఉపాధ్యాయులు, 7,00,000 విద్యార్థులు ఉండేవారు. అతని భక్తితో పాటు జర్మన్, ఇంగ్లీషు భాషలలోని పరిజ్ఞానము కూడ దానికి గొప్పదోహదము చేసినది. ఆయనను అనేక సంఘములు కోరుకొనుటకు యిది యొక ముఖ్యకారణమని చెప్పవచ్చును.

అయితే కుటుంబము సంగతి ఏమిటి? నలుగురు బిడ్డలను పెట్టుకొని (మేరీఆన్,ఎలిజాద్రయా ఫిలిఫ్స్‌లు మరణించారు) సంఘం కట్టించిన (1825) చిన్న యింటిలో ఎంతో కష్టపడుతుండేది మేరీ. ఆర్థిక పరిస్థితులు కూడా అరకొరగా ఉన్నవి. బిడ్డలు సహాయం చేస్తున్నా ఆమె కష్టము ఆమెకే. విశ్రాంతిలేదు, సుఖము లేదు. ఒక వైపు భర్త

ఏలాగున్నాడో, తింటున్నాడో లేదో అనే ఆందోళన ఆమెను కృంగదీస్తున్నది. భర్తరాక కొరకు కన్నులు కాయలు కాసేటట్లు కనిపెట్టుకొనివున్నది. ఆమెకు నిరాశే ఎదురయ్యేది. ఇవన్నీ కలసి ఆమె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసినవి. ఆమెలో జీర్ణించుకొనిపోయిన వ్యాధి అంతకంతకు తీవ్రరూపము దాల్చుచున్నది. తల్లిదండ్రుల ఆదరణ కరువైపోతే పిల్లలు ఏలాగు జీవిస్తారో ఊహించుకొనలేక తీవ్ర మనస్తాపనకు గురైయ్యేది. ఈ హృదయ విదారక పరిస్థితి బిడ్డలపై కూడా ప్రభావము చూపినది. తల్లి తీవ్ర అనారోగ్యము పరిస్థితిని చూచి బెంబేలు పడిన తియోఫిలాస్ తల్లి మంచము ప్రక్కనే తన జన్మదినమును జరుపుకొన్నాడు. బిడ్డలు ఆమెకు ఎంతో సేవచేసేవారు. సంఘస్థులు కూడా సహాయ సహకారములు అందించుచున్నారు. సంఘ పాస్టరు పీటర్ రిజెర్‌గారు తరచు ఆమెను పరామర్శించి, ఆత్మీయ ఆదరణనందించుచు, విశ్వాసములో బలపరుస్తూ ధైర్యము చెప్పేవాడు. ఒకరోజు ఉదయం సోఫియా తల్లి దగ్గరకు వచ్చి నాన్నగారు త్వరలో వస్తున్నారని చెప్పినది. "నిజం అనుకుంటున్నావా" అని తల్లి ప్రశ్నించినది. అవును, నా 21వ జన్మదినమునకు వచ్చెదనని నాన్నగారు వాగ్దానము చేశారని సంబరపడుతూ చెప్పింది. ఆముద్దుల పట్టి, ఆమె ఎదురు చూచుచున్నట్లే హయ్యరు వచ్చుచున్నాడు. తిమోథీ అల్లంత దూరములో తన తండ్రిని చూచి కేరింతలు కొడుతూ, ఆ వార్తను తల్లికి తెలియజేశాడు. అయినా తనక్లిష్టపరిస్థితినామె జీర్ణించుకొన లేకపోయినది. అట్టి విపత్కర పరిస్థితులలో (1839 జనవరి 7 సోమవారం) న హయ్యరు యింటికి రానేవచ్చినాడు. సోఫియాను ముద్దుపెట్టుకొని జన్మదిన శుభాశీస్సులు తెలియజేశాడు. బిడ్డలందరిని భుజము తట్టి ముద్దుపెట్టు కొన్నాడు. తెచ్చిన బహుమతులను, మిఠాయిలను బిడ్డల కిచ్చాడు. మేరీ అతనిని ఎంతో సాదరముగా ఆహ్వానించినది. భార్య ఆరోగ్యము గురించి విచారించినాడు. ఆమె పరిస్థితి చాలా దుఃఖకరముగా ఉన్నదని సోఫియా చెప్పినది. తండ్రిని చూడగానే సంతోషించుటకు బదులు తల్లి, పిల్లలు బోరున ఏడ్చినారు. హయ్యరు ఆమె మంచము ప్రక్కనే కూర్చుండి కొన్ని ప్రశస్తమైన గంటలు గడిపినాడు. ఎంతో ధైర్యపరచాడు. పిల్లలను కూడా ఓదార్చాడు. తల్లికి ఎంతో సహాయ కారులుగా ఉంటున్నందుకు ఒక్కొక్కరిని అభినందించి, ఆశీర్వదించినాడు.

పశ్చిమ పెన్సిల్వేనియా, మేరీలాండ్ రాష్ట్రములలో పెక్కు సంఘములను స్థాపించి, దేవాలయములు నిర్మించినానని, సండేస్కూలు సేవను విస్తరింపచేశానని, 567 మంది ఉపాధ్యాయులు 4890 మంది విద్యార్థులు కలరని భార్యకు, బిడ్డలకు సగర్వముగా చెప్పినాడు. నిజమే, పదకొండు సంవత్సరములు కుటుంబమును విడిచి పశ్చిమ అమెరికాలో సేవ చేశాడు. అందుకు మేరీ, "మీ సేవను బట్టి నేను ఆనందిస్తున్నాను, గర్విస్తున్నాను కూడా, దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. నలుగురు బిడ్డలను పెట్టుకొని ఎంతో కష్టంగాను, ఒంటరిగాను జీవిస్తున్న మీ భార్య సంగతి ఎప్పుడైనా ఆలోచించారా? ఆమె సంగతి పట్టించుకున్నారా?" అని కన్నీరు మున్నీరుగా కారుస్తు దీనవదనంతో తన వ్యధను వెళ్ళ గ్రక్కింది. దానికి జవాబుగా హయ్యరు "ప్రియమైన మేరీ, భర్త దూరప్రాంతములో నున్నప్పుడు నలుగురు బిడ్డలను పెట్టుకొని ఒంటరిగా జీవించుట ఎంత కష్టమో నేనెరుగుదును నిన్ను బట్టి నేను అతిశయిస్తున్నాను ప్రియా" అని ఆమెను వెన్ను తట్టి ఓదార్చినాడు. ఆమె కూడా అదేరీతిగా అతనిని అభినందించినది. ఒకరినొకరు ముద్దుపెట్టుకున్నారు.

ఇద్దరి ముఖములలో చిరునవ్వులు చిందులు వేసినది. 20 సం॥లు భర్తకు సేవలో సహకరించినది. మేరీ తన భర్తచేతులలో చేతులు వేసినది. దుఃఖవదనముతో తనకు ఒక వాగ్దానము చేయమని కోరినది. ఏమిటది? "నేను చనిపోయిన తర్వాత మీరు ఎవరిని పెండ్లిచేసికోనని" "అలాగే" అని హయ్యరు తల ఆడించుచు ఆమెకు వాగ్దానము చేశాడు. ఆమె మనస్సు కుదుటపడినది. అది శనివారము (జనవరి 12) రాత్రి పిల్లలందరు ప్రార్థన గదిలోనికి వెళ్ళినారు. "కొన్ని సంవత్సరముల నుండి మీ తండ్రి మీకు దూరముగా ఉన్నా మీకు మీరుగా జీవించడం నేర్చుకున్నారు.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నెవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.
అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.I ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.
ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"T.V** కార్యక్రమం **'శుభవార్త' T.V** ఛానల్లో వెలువడును.
అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.
Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)
Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)
ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.
మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**


**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**



క్విజ్ 63

# జూన్ నెల ప్రశ్నలు

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**కీర్తనలు ప్రారంభం 80 నుండి 100 వరకు**

**1. యెహోవా ఆలోచనలు ఎట్టివి? వాటిని గ్రహింపని వారు ఎట్టివారు?**

**2. యెహోవా రక్షణ సువార్తను ఎప్పుడు ప్రకటింపవలెను?**

**3. బలిపీఠము వద్ద పక్షులకు ఆశ్రయ స్థానము ఎట్ల సాధ్యమని మీరు భావించుచున్నారు?**

## మే నెల ప్రశ్నలకు జవాబులు:

**1. దేవుని పర్వతము ఏది, దేవ పర్వతము అనగా ఏది?**

**జవాబు** : బాషాను పర్వతము. దేవ పర్వతము అనగా బాషాను పర్వతము. **కీర్తనలు 68:15,16**

**2. గతనెలలో అప్పుతీర్చని వారే ధనవృద్ధి చేసికొందురు - నిజమేనా ?**

**జవాబు** : అవును నిజమే. అప్పుతీర్చని వారే ధనవృద్ధి చేసికొందురు. **కీర్తనలు 73:12**

**జవాబులు వ్రాసిన వారు :**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసారావుపేట)**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీ పల్వాయ్ ధర్మేష్ (వరంగల్)**
**శ్రీమతి సి.హెచ్.సంపూర్ణసాల్మన్ (నరసారావుపేట)**

## ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| నిమ్మగడ్డ సుధీర్ అమీర్‌పేట | హైదరాబాదు | 1500 |
| డా॥ వై.యస్. పురుషోత్తం రెడ్డి | పులివెందుల | 1200 |
| బిషప్.డాక్టర్.ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ సుగుణమ్మ | పులివెందుల | 1000 |
| డా ॥ హూస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ జడ్ సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీమతి శారా మార్గరేట్ | కమలాపురం | 1000 |
| శ్రీ యదవల్లి ప్రసాద్‌రావు | వరంగల్ | 1000 |
| శ్రీమతి సమత నాద్ | గుంటూరు | 1000 |
| రెవ. శీరం ఐజక్ | కాకినాడ | 500 |
| అ॥పో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| ప్రసన్న భారతి | ఒంగోలు | 500 |
| శ్రీ బెన్నిసన్ | బెంగలూరు | 500 |
| శ్రీ చేబ్రోలు దానియేలు రాజ్ | నర్సరావుపేట | 500 |
| కుమారి అనిత | కర్నూలు | 500 |
| శ్రీమతి దేవమణి సుబ్బారెడ్డి | పులివెందుల | 500 |
| శ్రీమతి హేమలత శ్యాంసన్ | పులివెందుల | 500 |
| కుమారి గీత థెయొఫిలాస్ | పులివెందుల | 500 |
| శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు | నెల్లూరు | 500 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 500 |
| శ్రీ హరకుమార్ | నెల్లూరు | 300 |
| డా॥ ఇశ్రాయేల్ రాజ్ | కర్నూలు | 300 |
| శ్రీ అబ్రహామ్ శామ్యూల్‌శర్మ | పొన్నూరు | 300 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీ శామ్యేల్ జాన్ | పులివెందుల | 200 |
| శ్రీ నాగేళ్ళ ఏలియా | నందికొట్కూరు | 200 |
| శ్రీమతి గుత్తికొండ అన్నమ్మదానియేలు | నర్సారావుపేట | 200 |
| శ్రీమతి యం.సత్యవతి | నెల్లూరు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| వై.యస్. మనోహర్ రెడ్డి | పులివెందుల | 200 |
| డా॥ దేవనందం | పులివెందుల | 200 |
| జి. చంద్రశేఖర్ సామ్యేలు | ఒంగోలు | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 8

1960లో ఒంగోలుకు 'ది టెన్ కమాండ్‌మెంట్స్' సినిమా వచ్చింది. నేను ఆ హాలు వారి దగ్గరకు వెళ్ళి ఊరువాడలా ఆ సినిమాని గురించి అడ్వర్ట్‌టైజ్ చేస్తానంటే ఒక కారు, మైకు ఇచ్చి పంపించారు. 15 రోజులు పల్లెపల్లెలా ఉచితంగా ఆ సినిమా గురించి చెప్పాను. ప్రతిరాత్రి రెండో ఆట ఆ సినిమా చూశాను. అందువలన మోషే అనగానే ఆ సినిమాలో మోషే గుర్తుకు వస్తాడు. యేసుప్రభువు 30 సంవత్సరాల లేత వయస్కుడైతే 40 ఏండ్లవానిగా ఫోటోలు చూపిస్తారు. యేసుప్రభువును ఈ లోకంలో ఎవరు అనుకరించగలరు? ఆ దీనత్వం, ప్రేమ, జాలి కళ్ళలో ఏ మానవుడు చూపగలడు? అనుకొనేవాడిని.

నేను ఇంటి లోపలికి వచ్చి కుడిప్రక్కకు చూసినప్పుడు యేసుప్రభువు యూదులు భోజనము చేసే పద్ధతిలో కూర్చుని ఉన్నాడు. ఎడమ చేతిమీద ఆనుకుని ఎడమవైపుకి పండు కున్నట్లుగా గోడకు కాళ్లు చాపి కుడిచేత్తో రొట్టె తింటున్నాడు. రొమ్మున ఆనుకొనిన శిష్యుడు, అనగా యేసుప్రభువు భోజనమునకు పైవిధంగా కూర్చున్నప్పుడు యేసుప్రభువుతో మాట్లాడాలంటే యేసుప్రభువు రొమ్ముకు తన వీపు తగిలేటట్లుగా తిరగాలి. పరిసయ్యుని ఇంట్లో ప్రభువు ఈ విధంగానే భోజనమునకు కూర్చునప్పుడు పాపాత్మురాలైన స్త్రీ ఈ విధంగా భోజనమునకు కూర్చునిఉన్న యేసు పాదములను కన్నీటితో కడిగింది.

యేసుప్రభువు ఆ విధంగా రొట్టెతింటూ, నేను లోపలికి వచ్చినప్పుడు తలెత్తి నన్ను చూశాడు. 'వచ్చావా?' అన్నట్లుంది ఆ చూపు. నన్ను చూచి ఆ హాలు మధ్యలో చాప మీద కూర్చుని వున్న ఒక వ్యక్తితో ఏదో సీరియస్‌గా మాట్లాడుతున్నాడు. నేను నా తల త్రిప్పి ఆ వ్యక్తిని చూడలేదు. యేసుప్రభువు మీద నుండి నా కళ్లు త్రిప్పలేదు. కొంచెంసేపు నిలుచున్నాను. కడుపు ఎత్తుగా, కాళ్ళుచేతులు సన్నగా, కడుపు బరువుగా నెప్పిపుట్టింది. అక్కడే చూస్తూ కూర్చున్నాను. అప్పుడు ప్రభువు తలత్రిప్పి నన్ను చూసి మరలా ఆ హాలులో వున్న వ్యక్తితో ఏదో భాషలో మాట్లాడు తున్నాడు. నాకు ఆ భాష అర్థంకాలేదు.

అంతలో నేను లోనికి వచ్చిన దారినే ఒక స్త్రీ నాకు, ప్రభువుకు మధ్యగా వచ్చి మరొక రొట్టె ఆయన ప్లేటులో పెట్టి వెళ్లింది. ఆమె కాళ్లు మాత్రం చూశాను. ఆమె ముఖం చూడలేదు. కాని వెంటనే ఆమె పేతురు అత్త అని, ప్రభువుకు పరిచర్య చేస్తుందని, ప్రభువు మాట్లాడుతుంది పేతురుతో అని, ఇది పేతురుగారి ఇల్లు అని గ్రహించాను.

తర్వాత ప్రభువు పరుపు మీద నా ఎదురుగా ఐదు అడుగుల దూరంలో కూర్చుని నన్ను చూస్తున్నాడు. నేను కూడ ఆయన ముఖాన్ని, ఆయన వెంట్రుకలను (మెడ మీద వరకే వున్నాయి), చిన్న గడ్డం, బలమైన శరీరం, గుండ్రని లేత ముఖం 30 సంవత్సరాల యౌవనస్తుడు. తెల్లని అంగీ కొంచెం ఆకుపచ్చ రంగు. చాలాసేపు ఆయన కళ్ళలోకి చూస్తున్నాను. ఆయన కూడ నన్ను కన్ను ఆర్పకుండా చూస్తున్నాడు. దాదాపు పది నిమిషాలైనా ఏమీ మాట్లాడకుండా ఒకరినొకరం చూసుకుంటున్నాము. ప్రభువు నా గురించి ఏమి ఆలోచిస్తున్నాడో కాని, నేను మాత్రం ఆయన రూపురేఖలు చూస్తూ ఈయనది జపాన్ ముఖమా, చైనా ముఖమా? ఏదీ కాదు మన ముఖమే. ఆసియా వాసుల ముఖమే అని అలా ఆలోచిస్తున్నాను.

తర్వాత ఆయన లేచి నేను వచ్చిన వాకిట్లో గుండా వెళ్తున్నాడు. నేను లేచి ఆయనను అనుసరించాను. నా వెనుక పేతురుగారు వస్తున్నాడు. కాని నేను యేసు మీద నుండి నా కళ్లు త్రిప్పలేదు. సాయంకాలం సూర్యుడు ఆయన వీపు మీద పడుతున్నాడు. ఇంట్లో లేతపచ్చరంగులో వున్న అంగీ ఇప్పుడు సూర్యకిరణాల వల్ల ముదురు ఆకుపచ్చ రంగుకు వచ్చింది. ఇంటి ప్రక్కగా ముగ్గురం నడుస్తున్నాము. ఇంటి ముందు భాగమున పెద్ద వీధి. పట్టణమంతయు ఆ ఇంటి వాకిట కూడియున్నది. ఆయనను చూడగానే అంతా లేచి నిల్చున్నారు. కాని ఎవరూ గోల చెయ్యటం లేదు.

ఇంటి చుట్టూ చెక్క ఫెన్సింగ్ ఉంది. ఇంటిముందు గేటు ఎదురుగా ప్రభువు నిలుచున్నాడు. నేను ఆయన ఎడమ ప్రక్కన నిలుచున్నాను. నా ఎడమప్రక్కన పేతురుగారు నిలుచున్నాడు. అయినా నేను పేతురుగారి ముఖం చూడలేదు. ప్రభువు ముఖం నుండి నా కన్నులు త్రిప్పలేదు. ఆయన తల త్రిప్పి నన్ను చూశాడు. నేను వెళ్ళి మా ఎదురుగా వున్న పెద్ద గేటు పైన వేయబడిన గడియ తీసి ప్రభువు వైపు చూస్తూ వచ్చి మామూలుగా ఇందాక నిలబడివున్న చోటనే నిలుచున్నాను. గేటులో నుండి లోనికి వచ్చిన ఒక యౌవనస్తుడు ప్రభువు ఎదురుగా నిలబడ్డాడు. ఆయన తన రెండు చేతులు ఆ యౌవనస్తుని కణతల మీద పెట్టి, తల పైకెత్తి చూస్తున్నాడు. ఎడమ ప్రక్కన నిలుచున్న నేను ఆయన ముఖం చూస్తూ – నాలాగా యేసుప్రభువును ఇలా దగ్గరగా నిలిచి చూసే భాగ్యం ఈ లోకంలో ఎవరికీ కలుగులేదు అనుకుంటున్నాను. ఆ రోగియైన యౌవనస్తుని లోపలి రోగమంతా ప్రభువు తన శరీరంలోనికి తీసుకుంటు న్నాడు. ఆ యౌవనస్తుని ముఖం ఇప్పుడు తేటగా మారింది. ప్రభువు తన చేతులు అతని మీద నుండి తీస్తూ నావైపు చూశాడు. అతను స్వస్థత పొందినవాడై ప్రభువు కుడివైపుగా లోపలకి వెళ్ళాడు.

**ఇంతలో** చాలమంది మనుష్యులు పెద్దపెద్దగా మాట్లాడుకుంటూ ధనధనమని మెట్లు ఎక్కుతున్న శబ్దం వినిపించి నా తలతిప్పి ఎడమవైపుకు చూశాను. నేను కూర్చున్న మంచము వెనుక క్రింద నుండి పైకి మెట్ల మీదుగా జానెట్ పైకి వచ్చింది. ఆమె వెనుక సూసన్, సామ్రాట్, మరి ఆరుగురు పాస్టర్లు పైకి వచ్చారు. వారిని ముందుకు రానీయకుండా జానెట్ వారికి అడ్డంగా నిలబడి నావైపు వింతగా చూస్తుంది. ఆమె నన్ను అంతకు ముందు చూచి ఉండలేదు. ఆమె అలా ఎందుకు చూస్తుంది? అక్కడే ఎందుకు నిలబడిపోయింది అనుకుంటూ నా రెండు పాదాలు, కాళ్ళు, నా చేతులతో ఎత్తి ఇవతల పెట్టి లేచి నిలబడి ఆమె వైపుగా నడవటం ప్రారంభించాను. ఆమె వెంటనే కదిలి, నా వైపు వస్తూవుంది. కాని ఆమె మెడవంచి, కళ్ళు పైకెత్తి నన్ను పరీక్షగా చూస్తూ నా దగ్గరకు వస్తూవుంది. ఈమె అలా ఎందుకు చూస్తూ వస్తుంది? అనుకుంటూ నేను కదిలాను. మేము ఒకరికొకరం దగ్గరగా వచ్చినప్పుడు ఆమె నా కళ్ళలోకి కళ్ళు పెట్టి చూస్తూ –

'ఇప్పటిదాక నువ్వు ప్రభువు ఎదురుగా ఉండి ఆయన కళ్ళలోకి చూస్తున్నావు కదూ!' అంది. ఔను కదా నేను ప్రభువు ముఖం చూస్తూ వున్నాను కదా అనుకున్నాను. **"నువ్వు ప్రభువును చూస్తున్నావు. నేను కూడా మీ యిద్దరిని చూశాను, కానీ నేను ప్రభువు వీపు మాత్రం చూస్తున్నాను. నువ్వు ఆయన ముఖం చూస్తున్నావు. ఈలోకంలోని మరెవరూ ప్రభువు ముఖం చూడలేదు. నువ్వైతే నీ యీ కళ్ళతో ఆయనను చూస్తున్నావు. నేను వెనుక భాగం చూశాను ఆయన ముఖం చూడలేదు. నువ్వు ధన్యుడవు"** అన్నది.

నేను లోపలికి నడిచి సోఫాలో కూర్చుని నా ఎదురుగా వున్న కుర్చీలు చూపించి వారిని కూర్చోమన్నాను. ఆమె వెంటనే –నేను కూర్చోను నువ్వు ప్రభువును చూశావుగా అన్నది. అందరూ నిలబడే వున్నారు. ప్రార్థన చెయ్యమని అడిగాను ఆమెని. నేను ప్రార్థన చెయ్యను, నువ్వు ప్రభువును చూశావుగా అన్నది. ఆమె ఎందుకు ప్రార్థన చెయ్యననింది అని అనుకుంటూ వుంటే, ఆమె దగ్గరగా వచ్చి 'నీ కాళ్ళు కడుగుతాను' అంది. నేను ఆశ్చర్యపోయి సామ్రాట్‌ని 'ఈమె రోగికి ప్రార్థన చేసేముందు వాళ్ళ కాళ్లు కడుగుతుందా?' అని అడిగాను. 'లేదు పెదనాన్న, ఈమెతో గత పదిరోజులు గా తిరుగుతున్నాము, ఆమె ఎవరి కాళ్ళూ కడగలేదు' అన్నాడు. మేము తెలుగులో మాట్లాడుకుంటుంటే నాకు ఇంగ్లీషు రాదనుకొని ఆమె సామ్రాట్ వైపు తిరిగి 'నేను మీ పెద్దనాయన కాళ్ళు కడుగుతానని ఆయనకి చెప్పండి' అన్నది. 'ఆయనకు ఇంగ్లీషు వచ్చు' అన్నాడు సామ్రాట్. నా చిన్న కూతురు జయశీలిని పెద్ద బేసిన్, ఓ జగ్గుతో నీళ్ళు తెచ్చి నా పాదాల మీద నీళ్ళు పోస్తుంటే జానెట్ నాకు ఎదురుగా నేలమీదకు వంగి నా రెండు మోకాళ్ళ నుండి పాదాల వరకు కడిగి లేచి నా ప్రక్కగా వచ్చి తన కుడి చేయి నా కుడి భుజం మీద వేసి నిలబడింది.

**(సశేషం)**

సాక్ష్యము

# రోగాలపై విజయాన్నిచ్చిన ప్రభువు

శ్రీమతి.రత్నకుమారి, కరీంనగర్.

1991 జూన్ మాసంలో నాకు మెడపై చెవి నుండి మెడ దాక అటు ఇటు కోడిగుడ్డు అంత గడ్డలు వచ్చినాయి. నాకు స్వరం రావట్లేదు. ముక్కులో నుండి దుర్వాసన, హాస్పెటల్లో చూపించుకోవాలి అనుకున్నాను. అప్పుడప్పుడే ప్రభువులోకి వస్తున్నాను.

మా ఎదురింట్లో అన్యులు యేసయ్యను తెలియని వారు ఉండేవాళ్ళు ఆమె నాతో ఇలా అన్నది. మీరు యేసు మత పోళ్ళు కదా! హాస్పెటల్‌కు ఎందుకు వెళ్ళుతున్నావు. మీరు పార్ధన చేసుకుంటే ఏ రోగమైన తగ్గుతుందంట కదా! అని ఎగతాళిగా అన్నది. ఆ మాట ఎగతాళిగా అన్నా నా చెంప మీద కొట్టినట్లు అనిపించింది. నేను మోకరించి ప్రార్థన చేశాను. ప్రభువా నన్ను స్వస్థపరచుమని ప్రార్థించి హాస్పెటల్‌కి అయ్యే ఖర్చు కానుక వేస్తాను అనుకొని రోజు ఆ గడ్డల మీద జెండుబామ్ రాసుకుంటూ ప్రార్థించాను. అవి తగ్గిపోయాయి. ఒక రోజు నా కుమారుడి ఆరోగ్యం బాగా లేకపోతే హాస్పెటల్‌కి తీసుకువెళ్ళాను. ఆ డాక్టర్‌తో నా సంగతి చెప్పాను. ఆయన నా మెడ మీద చేతితో నొక్కి ఏమి లేవు కనిసం బిళ్ళలాగ అన్నా గడ్డలు ఉండాలిగా అన్నారు. నేను ప్రార్థన చేసుకున్నాను అన్నాను. ఏవరు ఎమనుకుంటారో అని నేను ఎప్పుడు ఆలోచించకుండా నా యేసయ్య విషయాన్ని గర్వంగా చెప్పుకుంటా అలాగ అంటే ఎంతో ఇష్టం.

1992 సం॥లో నాకు ముక్కులో గ్లాన్డ్స్ పెరిగి ఊపిరాడక నాకు నిద్ర వచ్చేది కాదు. ఒక ఎండాకాలంలోనే ఆరోగ్యం. చలి, వర్షాకాలంలో నాకు తుమ్ములు, జలుబు జ్వరం.. ఎప్పుడు అలానే ఉండేది. ఉదయాన్నే బయటకు వెళ్ళాలంటే నావ్వల్లయ్యేదికాదు. విపరీతమైన తుమ్ములు అందుకే సూర్యుడు వచ్చేదాకా బయటకు వెళ్ళేదాన్ని కాదు. రాత్రులు ఊపిరాడక ముక్కుపొడిలో జిందాతినస్మాత్ కలిపి ముక్కులో పీల్చుకొని పడుకుంటే కొంత ఉపశమనం కలిగేది. అది 5 నిమిషాలే మళ్ళీ మాములే అలా 1996 దాక బాధ అనుభవించాను. నేను విశ్వాస పదంలోనే నడుస్తున్నా ప్రభువు ఈ విషయంలో ఎందుకో నేను స్వస్థపరచమని అడగలేదు. నాకు ఒక దుఃఖముండేది. వేకువనే 5 గంటలకు అన్యుల గుళ్ళల్లో (స్తుతి) పాటలు వినబడతాయి, ముస్లింల దర్గాల్లో  అల్లా అని వినబడతాయి. కాని నా యేసుని ఎందుకు స్తుతించరు. ఏ చర్చివాళ్ళు అలా చేయడంలేదు. కరీంనగర్‌లో అప్పుడు నేను రోషంతో 1996లో అర గంట స్తుతికే కేటాయించాలి. అని వేకువనే 5 గంటలకు లేచి 5.30 దాక స్తుతి ప్రార్ధన అలావాటుచేసుకున్నా. మరి వేకువనే లేస్తే తుమ్ములు? ఒక్క పాట పాడాలి అంటే 10 నిమిషాలు ఊపిరిపడుతుంది. ప్రభువా! ఏంటి ఈ పరిస్థితి నేను నిన్ను మహిమపరచాలి నా స్వరమెత్తి కీర్తించాలి అని కన్నీటితో అడిగేదాన్ని .అలా చాలా రోజులు గడిచిన పిదప ఒకరోజు నాకు జ్ఞాపకం వచ్చింది. నాకు తుమ్ముల రోగం ఉండేది కదా! ఏమైంది. అని ఇప్పుడు నేను చల్లనీళ్ళతో స్నానం, వేకువనే లేచి బయటకు వెళతాను. ఏవి నన్ను ఏమి చేయలేదు. దేవునికి స్తోత్రం. "అతడు నన్ను ప్రేమించుచున్నాడు కనుక అతన్ని తప్పించెదను"

నా రోగం కోసం బాధ కంటే వేకువనే నా ప్రభువుకి నా జీహ్వాఫలాలు అర్పించాలి? నా వలన చుట్టుప్రక్కల వాళ్ళకు నిద్రభంగం కలిగినా, లేక నా స్వరం బాగులేదని వెక్కిరిస్తారని అనిపించిన స్తుతించాను. సాతాను నన్ను ఎంతో వెనక్కి లాగాడు. కాని, స్తుతి యాగము నర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు – అని ప్రభువు బలపరచాడు. పౌలు, సీలలు చెరసాలలో బందించినప్పుడు వారు స్తుతించారు. వారి బందాలు విడిపోయి చెరసాల బ్రద్దలైంది. అక్కడ కొన్ని ఆత్మలు రక్షించబడ్డాయి. అలాగే నా స్తుతిలో నేను స్వస్థత పొందాను. దీర్ఘకాలంగా ఉన్న రోగం పోయింది. మా ఇంట్లో ఆరాధన జరుగుతుంది . అనేకులు ప్రార్ధనకు రావడం ఇప్పుడు జరుగుతుంది. దేవునికి స్తోత్రం.


1997లో నాకు విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. ఎలా అంటే నా ఆఫీసులో ఎక్కువ వర్క్, సీటులోనే కుర్చోనేదాన్ని. ఉన్నట్లుండి సాయంత్రం 4 గంటలకు నేను సీట్లోనుంచి లేద్దాం అనుకున్నా కాని లేవలేకపోయాను. నా కడుపు నరాలన్ని రాయిలా అయిపోయి లేవలేకున్నా బలం కూడకట్టుకొని మెల్లగా లేచి బాత్‌రూమ్‌కి వెళ్ళి వచ్చి కూర్చున్న ఇంక కుర్చోనే ఓపిక లేక ఆటో పిలిపించుకొని ఆటోలో పండుకోని ఇంటికి వెళ్ళాను. కడుపు పగిలి పోతదేమో అనేలా గ్యాస్‌ఫామ్ అయింది. ఒక చేప కొట్టుకున్నట్లు కొట్టుకొని ఎడుస్తున్నా ఆ రాత్రి హాస్పెటల్‌కి వెళ్ళితే అడ్‌మిట్ చేసుకున్నారు. ఒక వారం రోజులు హాస్పెటల్‌లో ఉన్నా కడుపునొప్పి తక్కువ అయింది. ఇంటికి వచ్చాను, మరలా మరుసటి రోజునుండి అదే కడుపునొప్పి మొదలైంది. నేను మరలా అదే హాస్పెటల్‌కి వెళ్ళాను. డాక్టర్ టెస్ట్ చేసి నీకు ఆపరేషన్ చెయ్యాలి మీ కడుపులో పుండు ఉంది అని చెప్పి నాకు ఆపరేషన్‌కి అవసరమయె టెస్ట్‌లు రాసి ఇచ్చింది. ఈ టెస్ట్‌లు చేయించుకొని నా దగ్గరకు రా! ఆపరేషన్ ఎప్పుడు చెయ్యాలో చెబుతా అన్నది. నాకు ఒక్క నిమిషం కళ్ళు తిరిగినట్లు అయింది. ఇప్పటికే హాస్పెటల్‌లో నుండి బయటికి వచ్చేవరకు 3000 అయినాయి. ఇంక ఇప్పుడు 10,000 అన్నా కావాలి! ఎలా? యేసయ్యా నువ్వే దిక్కు అనుకొని రోడ్డు మీదకు వచ్చి ఆటో కోసం చూస్తున్నా ఆ చీటీలన్నీ చించేశాను. ఎదో మొండి తనం వచ్చింది. ప్రభువా! ఈ నొప్పి తగ్గించి నాకు ఆరోగ్యం ఇస్తే నీ సేవ చేస్తాను, ఎక్కడికి పొమ్మంటే అక్కడికి పోతా, నీ సాక్షిగా ఉంటా ఈ మందులు వాడను అనుకొని ఇంటికి వచ్చి మందులన్ని దిబ్బలో పోసి మంచం మీద పడుకున్నా ఎంత ఆశ్చర్యం. ఒక స్విచ్ ఆపినట్లు నా కడుపులో బాధ మటుమాయం అయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు నాకు నొప్పి తెలియదు, రాలేదు. దేవునికి స్తోత్రం! ఆయనకు ఇచ్చిన మాట చొప్పున ఆయన చూపిన ప్రదేశములలోనే నేను ఇప్పుడు ఉండేది. ఆయన అబ్రాహామును పిలిచి నేను నీకు చూపు దేశంలో ఉండు అన్నాడు. అబ్రాహాము వెళ్ళి ఆయన చెప్పినట్లు ఉన్నందున ఆశీర్వాదాలు పొందాడు.

**25వ పేజి తరువాయి భాగం**

అభివృద్ధి చెంది విస్తారముగా సేవ జరుగుచున్నది. స్తుతియు మహిమ మన ప్రభువునకే చెల్లును గాక!

రెవ.బి.యం.సమూయేలు గారి సేవా ఫలితంగా సంఘములనే కాదు వారి కుటుంబమును కూడా దేవుడు బహుగా ఆశీర్వదించాడు. ప్రస్తుతం ఆయన కుటుంబం సభ్యులందరు కొడుకులు, కోడల్లు, కూతుళ్ళు, అల్లుళ్ళు, మనుమలు, మునిమనుమలు అందరు కలసి కుటుబ సంఖ్య మొత్త 114 చేరుకుంది. అలాంటి ప్రసంగీకుడు మంచి కాపరీ, మహా మనిషి రెవ.బి.యం. సమూయేలు గారు తన సేవా దినములు పూర్తి అయినప్పుడు ప్రభువు పిలుపును అందుకొని ఆగష్టు - 27 - 1963. వ తేది ప్రభువు నందు నిద్రించారు.

**(సమాప్తం)**



# పరిశుద్ధత

శ్రీమతి. ఆలూరి నిర్మలా మాథ్యూస్ ఒంగోలు.

మన దేవుడైన యెహోవా పరిశుద్ధుడు! యెహోవా పరిశుద్ధుడు... పరిశుద్ధుడు... పరిశుద్ధుడు! అని పరలోకంలో దేవదూతలు నిత్యం గాన ప్రతిగానములు చేయుచుందురు. మన దేవుడైన యెహోవా పరిశుద్ధుడు అని దావీదు తన కీర్తనలలో ఒకే అధ్యాయంలో వర్తమాన భవిషత్తు కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు. అని మానక రాత్రింబగుళ్ళు చెప్పుచుండును. (ప్రకటన 4 :8)

మన పరిశుద్ధ దేవునికి చెందినవన్నియు పరిశుద్ధములని బైబిలునందు చెప్పబడియున్నవి. అవి ఈ క్రింద గమనించగలము.

1. యెహోవా నామము పరిశుద్ధము. కీర్తనలు 97:12
2. ఆయన ఆత్మ పరిశుద్ధము (పరిశుద్ధాత్మ). రోమా 1 :7.
3. యెహోవా జ్ఞానము పరిశుద్ధము. యాకోబు 3 : 17
4. ఆయన పిలుపు పరిశుద్ధము. 2 తిమోతి 1: 10
5. యెహోవా ధర్మశాస్త్రము పరిశుద్ధము. రోమా 7 : 12
6. ఆయన ఆజ్ఞ పరిశుద్ధము. రోమా 7 : 12
7. ఆయన పర్వతము (సీనాయి) పరిశుద్ధము. కీర్తన 99:9
8. యెహోవా సృజించిన ఆకాశము పరిశుద్ధము. కీర్తన20:6
9. ఆయన నివాసస్థలము (పరలోకము) పరిశుద్ధము. కీర్తనలు 20 : 2.
10. దేవుని మార్గము పరిశుద్ధము. కీర్తనలు 77 : 13.
11. యెహోవా దూతలు పరిశుద్ధులు. కీర్తనలు 89 : 5.
12. ఆయన ప్రవక్తలు పరిశుద్ధులు. 2.పేతురు 3 : 2.
13. దేవుని యాజకులు పరిశుద్ధులు. 1పేతురు 2 :5.
14. ఆయన అభిషేకించు తైలము పరిశుద్ధము. కీర్తన89:20
15. నా పరిశుద్ధత తోడని దేవుడు ప్రమాణము చేయును కీర్తనలు 89 : 37.

పైన వ్రాయబడిన వాక్యములలో మన దేవుడు, మన దేవునికి సంబంధించినవన్నియు పరిశుద్ధములుగా గమనించితిమి. దీనిని బట్టి పరిశుద్ధతయే మన దేవుని గుణలక్షణము. ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్నప్పుడు ఆయన సంచరించిన ప్రదేశమును ''హోలీ లాండ్'' అని అంటారు. మనము ఆయన బిడ్డలమైనచో మనము, మనకు సంబంధించినవన్నియు కూడా పరిశుద్ధములై ఉండవలెను.

క్రైస్తవులకు సంబంధించినవి కూడ పరిశుద్ధమైనవిగా చెప్పబడుట ఈ క్రింద గమనించగలము.

1. క్రైస్తవుల మత గ్రంథం – పరిశుద్ధ గ్రంథం
2. క్రైస్తవుల ప్రార్థనా స్థలం – పరిశుద్ధ ఆలయం
3. ప్రభువును ఆరాధించే దినం – పరిశుద్ధ దినం
4. బాప్తిస్మం పొందిన క్రైస్తవులు రొట్టె, ద్రాక్షారసం పుచ్చు కొనుటకు కూడుకొను సహవాసం – ప్రభువు పరిశుద్ధ బల్ల సహవాసం.
5. పరిశుద్ధ గ్రంథములోని వాక్యములు – పరిశుద్ధ లేఖనములు
6. ప్రభువును గూర్చి వ్రాయబడిన పాటలు – పరిశుద్ధ గీతములు
7. క్రైస్తవుల వివాహము – పరిశుద్ధ వివాహము

ప్రియమైనవారలారా! ఆజ్ఞాతిక్రమము పాపము, పాపము వలన వచ్చు జీతము మరణము అని రోమా 6 : 23 లో చెప్పబడెను. దేవుడు సృజించిన ఆదాము, హవ్వ దేవుడు తినవద్దని ఆజ్ఞాపించిన పండును తినినందున పాపులయ్యారు. పాపమువలన మరణము ఈ లోకములోనికి ప్రవేశించెను. కనుక ఈ లోకములోనున్న మనమంతా పాపులం. రక్తప్రోక్షణ లేకుండా పాపక్షమాపణ లేదు అని వాక్యము చెప్పుచున్నది. పాపము పరిహరింపబడుటకు పాపుల రక్తము పనికి రాదు. కనుక పరిశుద్ధ రక్తము అవసరమైనందున దేవుడు తన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పరిశుద్ధునిగా పంపెను. పరిశుద్ధాత్మ వలన జన్మించినందున క్రీస్తు ఒక్కడే పరిశుద్ధుడు క్రీస్తు మన కొరకు తన పరిశుద్ధ రక్తము చిందించుట ద్వారా మనకు పాపక్షమాపణ కలిగెను. నేను పరిశుద్ధుడను మీరును పరిశుద్ధులై ఉండండి. అని, మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను నేనే అని దేవుడు పలుమార్లు తన వాక్యము ద్వారా మనలను హెచ్చరించుచున్నారు. (1 పేతురు 1:14, లేవియ 21:8) గనుక దీనిని బట్టి మన తండ్రికి పరిశుద్ధత ఎంత ప్రాముఖ్యమో, ఆయన బిడ్డలమైన మనకు అంత ముఖ్యం.

**(సమాప్తం)**

# Building material

**W**hat an immense mountain of building material we had torn out of the house we were renovating! Now it stood piled high and ready to be burned. I lit a match and soon the wind fanned the flames into an inferno. I had to retreat several yards from the fire, where the flames leapt high into the air and the temperature was such, that the wet ground all around started steaming.

Watching the spectacle for a while I left and went home.

The next day I returned to the sight where I had lit the fire. I could hardly believe it. From that huge mountain of building material almost half the size of small house, there remained nothing but a few handful of ash. Was there really nothing that remained? With a stick I stirred the tiny mound of remains a little. Just a few pieces of metal and a few small rocks had withstood the fire. Everything else had gone.

An immense change had occurred since yesterday. Building material that had once been carefully crafted was no longer in existence because it had not withstood the test of fire.

I stood there and soberly asked myself with what type of building material I build the spiritual fabric of God's kingdom. Would it stand the test? Could God apply the heat to my construction work without damaging it?

What a serious thought when the Bible in **1Corinthians 3:12 says:**

**S**ee to it that you do not build with hay, wood and stubble but with gold, silver and precious stones.

**L**ord help me not to build with hay, wood and stubble, but with durable materials of precious metal and precious stones that will stand your test of fire.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**


"commit the WORD to them that commit"

IGM BIBLE COLLEGE

▪ ఉచిత భోజనము, వసతి ▪

C.Th. ఒక సం॥, D.Th.రెండు సం॥లు,

B.Th. మూడుసం॥లు

పరిశుద్ధాత్మ నింపుదలచేత ప్రభువు రాకడ కొరకు సిద్ధపరచుచు, ఉత్తమమైన వేదాంత విద్య అందించుచు, క్రమశిక్షణతో కూడిన జీవిత శైలిని నేర్పించుచున్న వేదాంత కళాశాల.

**బ్రదర్ శీరం ఐజక్,**

**ఐ.జి.యం.**బైబిల్ కాలేజ్

కాకినాడ - 533005

ఫోన్:0844-2375553,

సెల్:9440123523,9959495302

# ఫ్లారెన్స్ నైటింగేల్ 2

చాలామంది రోగులు వారి వారి మిలిటరీ యూనిఫారంలోనే ఉండేవారు. చాలామంది రోగులు, గాయపడినవారు ఉండటం వలన భోజనం వడ్డించాలంటే నాలుగు గంటల సమయం పట్టేది. రాత్రి సమయంలో వారిని చూచేది లేదు. చీకటిలోనే రోగులు ఉండవలసి వచ్చేది. ఆ సమయంలో మరణాలు 42% ఉండేవి. నర్సులకు వారి భోజనం తినటానికి ప్రత్యేకమైన స్థలమేమి ఉండేది కాదు. అలాంటి ఆసుపత్రిలో 5 వంట గదులు, ఒక లాండ్రి ప్రారంభించింది. ఆమె తన స్వంత డబ్బును, అవసరమైన పనులకు వాడటం, మరియు తన స్నేహితుల నుండి డబ్బు సహాయం కోరి, కొన్ని పనులు చేసింది. కేవలం రెండు నెలల్లో ఆసుపత్రిని ఒక సమర్ధవంతమైన ఆసుపత్రిగా తీర్చిదిద్దింది. 6 నెలల్లో మరణాల సంఖ్య కేవలం 2 శాతానికి తేగలిగింది. అక్కడున్న డాక్టర్లు అందరు ఫ్లారెన్స్ నైటింగేలుకు తమ పరిపూర్ణ సహకారం అందించారు.

సైనికులందరు ఆమెను మెచ్చుకున్నారు. ఎంతో ప్రేమించారు. ఒక సైనికుడు ఇలా రాశాడు. ఆమె అలా బాధలతో ఉన్న రోగులను ప్రేమతో పలకరించడం, ముట్టుకోవడం ఎంతో ఉపశమనం కలిగించేది, కాని వందల సంఖ్యలో ఉన్న ప్రతి ఒక్కరిని తాకలేదు. అందువలన ఆమె నీడ మా తలగడలపై పడినప్పుడు ఆ నీడను ముద్దు పెట్టుకొనే వారము. ఆమె మా మధ్యకు రాకముందు బాధ, వేదనలతో ఉండేవారము. కాని ఆమె రాగానే ఆ స్థలమొక పవిత్రమైన ఆలయంగా అనిపించేది. ఆమె రాత్రులలో బాధలు మర్చిపోయి నిద్రిస్తున్న రోగులను ఒక చిన్న దీపం పట్టుకొని రోగులను గమనిస్తూ తిరుగుతుంటే అనాధలుగా అక్కడున్న వారి ముఖాలలో ఏదో కృతజ్ఞత, ప్రశాంతత కనిపించేది. ఆమె అలా దీపం పెట్టి రోగులను గమనించడం వలన ఆమెను “లేడీ విత్ ది లాంప్” అని అన్నారు. 1856 నాటికి “క్రిమియా” యుద్ధం ముగింపుకు రావటం, ఆమె అదే సంవత్సరం జూలై మాసం స్వదేశానికి రావటం జరిగింది. ఆమె క్రిమియా యుద్ధంలో చేసిన సేవను బట్టి ఆమెకు ఎన్నో సన్మానాలు, అవార్డులు వచ్చాయి. ఆమె కోరిక మేరకు నర్సుల శిక్షణకు నైటింగేల్ ఫండ్ ఒకటి మొదలు పెట్టబడింది. గొప్పగొప్ప వారు విరాళాలు ఇచ్చారు. బ్రిటిష్ సైనికులు వారి కొద్ది జీవితాలలో కొంత భాగం విరాళాలుగా ఇచ్చారు. దాదాపు 2,00,000 డాలర్లు వసూలయింది. ఆమె ఇంగ్లాండుకు వచ్చినా విశ్రాంతి తీసుకోలేదు. నాలుగు సంవత్సరాల తరువాత 1860 సం॥లో “నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్” మొదలు పెట్టింది. స్వయం ప్రతిపత్తి కలిగిన, ప్రపంచంలో మొట్టమొదటి “స్కూల్ ఆఫ్ నర్సింగ్” అదే రాను రాను గ్రేట్ బ్రిటన్‌లో స్కూల్స్ సంఖ్య పెరగటం మొదలయింది.

ఫ్లారెన్స్ నైటింగేల్ యొక్క సేవ మన దేశంలో ఆరోగ్య విషయములో సత్ఫలితాలనిచ్చింది. విక్టోరియా రాణి పిలుపు మేరకు ఇండియాలోని స్త్రీల ఆరోగ్య సంబంధమైన అవసరాల నిమిత్తం శాశ్వతమైన “నిధి” ఏర్పాటుచేశారు. దాని పేరు “Dufferin fund” ఆమె నర్సింగ్ విషయములపై వ్రాసిన నోట్సు ప్రతినర్సుకు విలువ కట్టలేని ఒక సాధనమైయున్నది. ఆమె కార్యాచరణ గల మనస్సు, పట్టుదల, దయ ఆమె పనికి ఆయుధాలు. వందల కొలది ఆమె వ్రాసిన ప్రతులు అన్ని కూడా ఆసుపత్రి నర్సింగ్, శానిటరీ విషయాలపైననే. ఆమెకు నర్సింగ్ విద్యావిధానములపై గల విస్తృతమైన జ్ఞానము, అనుభవమును బట్టి ఆయా నర్సింగ్ విద్యావిషయములలో గట్టిగా మాట్లాడుతుంది. 1893 సం॥ లో ఆమె వ్రాసిన ఒక వ్యాసం అమెరికాకు పంపడం జరిగింది. అందులో ఇలా వ్రాసింది. "Nursing should not be a profession, it should be a calling" అంటే “నర్సింగ్ అనేది ఒక వృత్తి కాకూడదు. అది ఒక పిలుపై ఉండాలి” అని. మరియు “రోగాన్ని కాదు కాని రోగిని పరామర్శించటం కళ” దీన్ని బట్టి రోగి పడక వద్దనే నర్సింగ్ బోధిస్తారు. బోధనలు, పుస్తకాలు విలువైనవి.

1867 నుండి రాత్రుల్లో పనిచేస్తున్నపుడు అప్పుడప్పుడు తన కండ్లలో నొప్పి వస్తుండేది. 1884 నుండి తనకు కంటిచూపు బాధ ఎక్కువైంది. 1889 సంవత్సరాని కంతా వార్తాపత్రికలు చదవలేని గుడ్డితనం వచ్చింది. chambers Encyclopaedia కొరకు వ్రాయవలసిన వ్యాసాన్ని

చూపులేని కారణంగా "డ్యూగ్‌లెస్ గాల్‌టోన్" అనే వ్యక్తిచేత వ్రాయించింది. కాని ఆమెలో ఉత్సాహం, పట్టుదల ఏ మాత్రం సడలలేదు. ఆమె మొదటి రెడ్‌క్రాస్ స్థాపనకు కారకురాలైనందున, లండన్‌లో 1907 సం॥ జూన్‌లో జరిగిన మీటింగు నుండి ఒక వర్తమానం పంపబడింది. ఆ వర్తమానంలో "ప్రపంచం ఎంత వరకు ఉంటుందో, ఆమె ప్రజలకు చేసిన పరిచర్యసేవలను బట్టి ప్రజల హృదయంలో అంతకాలం నిలిచి ఉంటుంది" అని అభినందించబడినది. నైటింగేల్ ట్రైనింగ్ స్కూల్ యొక్క జూబ్లిని పురస్కరించుకొని 1910 సం॥ మే నెలలో న్యూయార్క్‌లో జరిగిన కార్యక్రమంలో ఫ్లారెన్స్ నైటింగేల్ పవిత్రమైన సేవా జీవితాన్ని వేనోళ్ళ కొనియాడారు. అప్పటికే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో నర్సుల శిక్షణా కేంద్రాలు 1000 వెలిశాయి. 1910 సం॥ కంతా ఆమె మాట్లాడటం మానింది. ఆమె మరణ ఘడియలు ఆసన్నమయ్యాయి. 1910 సం॥ ఆగష్టు 13వ తేది సాయంత్రం చల్లగా నిద్రలోకి వెళ్ళింది. అంతే తిరిగి లేవలేదు.

ఫ్లారెన్స్ నైటింగేల్ వీలునామాలో వ్రాసిన కొన్ని విషయాలు – ఎలాంటి అలంకరణ చేయని తన శవ పేటికను ఇద్దరికంటే ఎక్కువ మంది వెంటరాగా అనుకూలమైన, దగ్గరగా ఉన్న స్మశానవాటికలో సమాధి చేయవలెను. తన సమాధి గుర్తుగా సాధారణమైన సిలువ, తన పూర్తి పేరు కాకుండా పొడి అక్షరాలు, మరియు పుట్టిన తేది, చనిపోయిన తేది వేయవలెను. అంతే కాకుండా, తన శవాన్ని వైద్య విజ్ఞానం నేర్చుకొనుటకు అప్పగించాలని కోరుకొన్నది. కాని ఆమె కోరుకున్న విధంగా జరుగలేదు. National funeral జరగాలని ఆమె శవాన్ని west minister Abbeyలో సమాధి చేయాలని అందరూ అనుకొన్నారు. కాని, ఈస్ట్‌విల్లో అనే స్థలంలో పూర్వీకుల సమాధులలో ఆమెను సమాధి చేశారు. ఆమె శవపేటికను ఆరుగురు బిషప్ సర్జంట్స్ (sargeants) మోసినారు. ఆమె సమాధి వారి పితరుల సమాధులలో చేర్చబడింది. ఇలా వ్రాయ బడింది. "f.N. Born 1820, Died 1910" ఆమె 90 సంవత్సరాల 3 నెలలు జీవించింది.

**(సమాప్తం)**

## 27వ పేజి తరువాయి భాగం

అయింది. ఆ భోజనం మొత్తం శరణాలయమునకు పంపించారు. గొల్లపూడి భాస్కర్‌రావుగారి అక్క అల్లుడు– ప్రసాద్ రావు గారి కుమారుడు కిరణ్ కుమార్ బెంగుళూరులో పనిచేస్తున్నారు. ఆయన తన దశమ భాగము దాదాపు అయిదారు వేలు నెలనెలా పంపిస్తారు.

2వ రోజు ఓ రెడ్డిగారు ఓ జీపులో ఓ బస్తా బియ్యం శరణాలయమునకు తెచ్చి మీకు ఈ బియ్యం చేర్చమని ఎవరో నాకిచ్చి వెళ్ళారు అని చెప్పారు. ఇక్కడ పెరిగిన ఒకరు "వెలుగు"లో పనిచేస్తున్నారు. మొన్న కర్నూలుకు వచ్చిన వరద ఇక్కడ నుండే ప్రారంభమయింది. ఆ వరదలో శరణాలయంలో వస్తువులన్ని కొట్టుకుపోయాయి. మరలా అన్నిటిని ప్రభువు సమకూర్చాడు. ఆలూరు పోలీసు స్టేషన్‌కి ఓ ప్రసవించే స్త్రీని కాన్పుకి తీసికొని వస్తే – వాళ్ళు జ్యోతి ఆశ్రమానికి పంపించారు. ఇంకా జడ్.సి. దేవదానం గారు చాల విషయాలు చెప్పారు. నన్ను కర్నూలు బస్‌స్టాండ్‌లో వదిలి వెళ్ళారు.

ఒంగోలు లాస్ట్ బస్ ఆగి ఉన్నది. కాని సీట్లు లేవు స్టాండింగ్ అన్నారు. అలానే క్రిందనే నిలుచుండి పోయాను. అరగంట తర్వాత బస్ కదులుతుంది. మరలా కండక్టర్‌ని కలసి నేను ఒంగోలు వెళ్ళాలి అన్నాను. 14వనెంబరు రిజర్వేషన్ చేయించుకొన్నవారు రాలేదు, ఎక్కండి. వారు వస్తే మీరు లేవాలి అన్నాడు. అప్పటికే చాలామంది నిలబడి ఉన్నారు. నేను టిక్కెటు తీసికొని సీట్లో కూర్చున్నాను. అంతే కండ్లు తెరిచేటప్పటికి బస్ మార్కాపురం చేరింది. నా కొరకు సీటు ఉంచిన దేవునికి కృతజ్ఞతలు తెలుపుకొన్నాను.

**(సమాప్తం)**

# మార్గదర్శి

బి.ఎ. విజయం, బేస్తవారపేట.

( గత సంచిక ముగింపు.....ముసాఫిరీ అనే పేరున ప్రతి సోమవారం ఉదయం బేస్తవారిపేట నుండి బయలుదేరి కంభం ఫీల్డులోని అన్ని సంఘాలకు గ్రామాలకు నడచి వెళ్ళి వారిని దర్శిస్తూ, బోధిస్తూ వారి కొరకు ప్రార్థనలు చేస్తూ తిరిగి శుక్రవారం రాత్రికి ఇంటికి (బేస్తవారపేటకు) చేరుకునేవారు.? )

శనివారం సిద్ధపడేదినం. మరుసటి దినం ఆదివారం కనుక ఆ దినానికై సిద్ధపడేవారు. ఆదివారం ఆరాధన అనంతరం సాయంత్రం వరకు ఒక్కపూట మాత్రమే వారికి విశ్రాంతి. సోమవారం ఉదయం మళ్ళీ ముసాఫిరీ అంటూ ఐదు రోజులు ప్రయాణము. ఈ ప్రయాణమంతా కాలినడకతోనే. రోజుకు సుమారు 25మైళ్ళు (40 కి.మీ.) నడచి సువార్త ప్రకటిస్తూ దేవుడు వారికి అప్పగించిన పనిని నమ్మకంగా జరిగించేవారు. ఇది ప్రతినిత్యము వారు జరిగించే నిత్యకృత్యాలు, దినచర్యలు.

ఆ తరువాత 1940 సంవత్సరం అనుకుంటాను. (సంవత్సరాలు సరిగ్గా తెలియదు) రెవ.టి.వాత్ని దొరగారు కంభం ఫీల్డుకు మిషనెరీగా వచ్చిన తరువాత వారితో కలిసి పనిచేయటం ఒక గొప్పఅవకాశంగా భావించి రెట్టించిన ఉత్సాహంతో సేవచేశారు. కంభం ఫీల్డుకు ఉత్తరదిశగా ఉన్న నల్లమల అడవుల్లో "బొల్లుపల్లె" అనే సంఘం నేటికీ ఉంది. ఈ గ్రామం అడవులకు సమీపంగా ఉండటం మూలాన రాత్రుల్లో పులి ఒకటి తరచుగా గ్రామంలోనికి వచ్చి మనుష్యులను ముఖ్యంగా పశువులను చంపటం ప్రారంభించింది. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న వాత్ని దొరగారు ఒకరోజు ఉదయాన్నే తన తుపాకీ తీసికొని బయలుదేరగా రెవ.బి.యం. సమూయేలుగారు కూడా తన తుపాకీని అనగా రెవ.జాన్ న్యూకోంబు దొరగారు అమెరికా వెళ్ళిపోతూ బహుమతిగా ఇచ్చిన సింగిల్ బారెల్ రిమింగ్‌టన్ రాన్డు అనే తుపాకీ (ఈ తుపాకీలో ఆరు తూటాలు ఒకేసారి లోడ్‌చేసి ఒకదాని తరువాత ఒకటి ఆటోమెటిగ్గా పేల్చవచ్చు) తీసుకొని యిద్దరు కలిసి బొల్లుపల్లె గ్రామం చేరుకొని ఒకరోజంతా ఆ గ్రామానికి సమీపంగా ఉన్న ఒక చెట్టుపైన మంచెవేసుకొని మాటువేశారు. సుమారు అర్ధరాత్రి దాటిన తరువాత నెమ్మదిగా గ్రామంలోనికి వస్తున్న పులిని చూచి వీరిద్దరు జాగ్రత్తగా ఒకరి తరువాత ఒకరు గురితప్పకుండా తుపాకులు పేల్చి పులిని చంపి దేవుని సేవకులుగా ఆత్మల రక్షణేకాదు, ప్రాణరక్షణ కూడా చేయగలమని నిరూపించారు. ఇక్కడ నుండి వాత్ని దొరగారు ఒంగోలు వెళ్ళిన తరువాత కూడా ఆ పులి చర్మం వాత్ని దొరగారి బంగ్లాలో గోడకు వ్రేలాడదీయబడి ఉన్నది. ఈ విషయం చూచిన వారందరికి ముఖ్యంగా ఒంగోలు వారికి చాలామందికి గుర్తుండే ఉంటుంది.

తరువాత 1950సం॥ ప్రాంతంలో అనుకుంటాను. రెవ.జాన్ క్లొ మార్టిన్ దొరగారు కంభం పొలసమాజానికి మిషనెరీగా వచ్చారు. ఈయనకు దేవుని సేవ అంటే ఎంతో ఆపేక్ష. కనుకనే ఆయన తన హౌస్ కారు(పెద్దకారు. మామూలుగా మన ఇంట్లో ఉన్నట్లుగానే ఆఫీసుగది, వంటగది, స్నానాలగది, పడకగది, మొదలగు అన్ని సౌకర్యాలు ఆ కారులో ఉండేవి.) తీసికొని బట్లర్‌ను వెంటబెట్టుకొని ముసాఫిదికి వెళ్ళేవాడు. రెవ.బి.యం. సమూయేలుగారు మాత్రం తనకు ప్రత్యేకంగా తయారుచేసిన గుడారములో బసచేస్తూ వారమంతా గ్రామాలలో సంచరిస్తూ సువార్తసేవ జరిగించేవారు. రెవ.బి.యం.సమూయేలు గారికి సేవపట్ల గల ఆసక్తిని గమనించిన మార్టిన్ దొరగారు ఆయన కంభం పొలసమాజములో ఉన్నంతకాలం రెవ.బి.యం. సమూయేలు గారి పట్ల అభిమానాన్ని పెంచుకొని చాలా గౌరవించేవారు. ఆ ప్రేమకు నిదర్శనంగా మార్టిన్ దంపతులు ఒంగోలుకు వెళ్ళిన తరువాత రెవ. బి.యం. సమూయేలు గారి కూతురు అమరమ్మ క్రీ.శే.

పర్వపోగు జయపాల్ గారి భార్య ఉద్యోగం లేక ఒంగోలులోనే ఖాళీగా ఉంటున్నదని విని వెంటనే మార్టినమ్మ గారు అమరమ్మ గారిని గుంటూరు పంపించి కుట్టు ట్రైనింగ్ ఇప్పించి ఒంగోలులోని హెచ్.సి.యమ్. బాలికోన్నత పాఠశాలలో కుట్టు టీచరుగా ఉద్యోగమిచ్చి ఆదుకోవటమే కాకుండా రెవ.బి.యం. సమూయేలు గారి కుటుంబం పట్ల వారికి ఉన్న ప్రేమను, అభిమానాన్ని నిరూపించుకున్నారు. అలాగే 1966వ సం॥లో అనుకుంటాను రెవ. మార్టిన్ దొరగారికి ఒంగోలులో ఆపరేషన్ చేయవలసి వచ్చినప్పుడు రక్తం అవసరమైతే ఈ అమరమ్మ గారే రక్తము ఇచ్చి మార్టిన్ దంపతుల పట్ల, వారి కుటుంబము పట్ల ఆమెకు గల అభిమానాన్ని ప్రేమను బయలుపర్చుకున్నారు.

ఆ దినాలలో రెవ.బి.యం. సమూయేలు గారు సువార్త సేవతో పాటు సంఘాలలో జరిగించిన కోతకాలపు పండుగ ఉత్సవాలు నేటికి చూచిన వారి హృదయాల్లో చెరగని ముద్రలు వేశాయి. కోతకాలపు పండుగ సందర్భంగా కంభం పొలసమాజపు నాలుగు వైపుల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని ఒక్కొక్క వైపు నుండి 250 మంది చొప్పున షుమారుగా వెయ్యిమంది వచ్చి ఊరికి నాలుగు వైపుల ఒక కిలోమీటరు దూరంలో సైనికుల్లా పొంచి ఉండి సరిగ్గా ఉదయం తొమ్మిది గంటలకు గుడి గంట మ్రోగంగానే నాలుగు వైపుల నుండి అందరు ఒక్కసారిగా పాటలు పాడుకుంటూ, డప్పులు మ్రోగిస్తూ ఆనందంగా గంతులు వేస్తూ గుడి ఆవరణములోనికి ప్రవేశిస్తూ ఉంటే ఆ వేడుకలలో పాల్గొన్నవారే కాదు చూచిన వారు సహితం ఎంతో భాగ్యవంతులు. మందిర ఆవరణమంతా గాన ప్రతిగానాలతోను, ప్రజల కేరింతలతోను, డప్పుల శబ్దాలతో మారు మ్రోగుతు ఉంటే పరలోకమందు ఎలాగో, భూలోక మందును అలాగే అని ప్రార్థించినట్లు దేవతల గాన ప్రతిగానాలతో పరలోకమంతా నిండిపోయినట్లుగా బేస్తవారపేటలోని ఎ.బి.యం. ఫీల్డు చర్చి ఆవరణమంతా కోతకాలపు పండుగ సంబరాలతో నిండిపోయేది. ఒక వైపున శ్రీ పులుగుజ్జు సంసోనుగారి బృందంచే భజనలు, చెక్క భజనలు మరొక వైపు శ్రీమతి మున్నంగి దీవెనమ్మగారు స్త్రీలకు నేర్పించిన జడకోలాటాలు యింకొక వైపున కర్రసాముల గారడీలు చూపరులను అలరిస్తూ ఉంటే ప్రేక్షకులే కాదు అప్పటి మిషనరీలైన రెవ.మార్టిన్ దంపతులు సహితం ఆనందంతో పరవశించి ప్రజలతో పాటు కలసి డప్పులకు అనుగుణంగా గంతులు వేశారంటే ఆ నాటి వేడుకల వైభవాన్ని చెప్పకనే గ్రహించవచ్చు. ఆ దృశ్యాలను వేడుకలను ప్రత్యక్షంగా చూచిన అప్పటి వారు నిజంగా ఎంత భాగ్యవంతులో కదా!

తెలుగు బాప్టిస్టు సంఘములన్నింటిని కలిపి “తెలుగు బాప్టిస్టు కన్వెన్షన్” అని పిలువబడుచున్న ఆ రోజుల్లో కన్వెన్షన్ యొక్క పాలక మండలిని “జాయింట్ కౌన్సిల్” అనేవారు. ఆ జాయింట్ కౌన్సిల్లో మిషనెరీలతో పాటు మనవారు కూడా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక కావటం చాలా ప్రతిష్ఠాత్మకంగా భావించవచ్చు. అట్టి ప్రతిష్ఠాత్మకమైన గౌరవం రెవ.బి.యం. సమూయేలు గారికి దక్కింది. కంభం పొలసమాజము నుండి రెవ.బి.యం. సమూయేలుగారు ఒంగోలు పొలసమాజము నుండి రెవ. పులుకూరి సాధుగారు, కర్నూలు పొలసమాజము నుండి రెవ.డి.సి. లింగయ్యగారు, నెల్లూరు పొలసమాజము నుండి రెవ. సి.యల్. జీవరత్నంగారు అప్పటి ముఖ్యమైన కాపరులలో కొందరు. నలుగురు కన్వెన్షన్‌కు నాలుగు స్థంభాలలాంటి వారని అప్పట్లో భావించేవారట. ఆ రోజుల్లో రెవ.బి.యం. సమూయేలు గారితో పాటు ఆయన సమకాలీయులైన బూదాల యెహాను గారు, పారి జాషువగారు, మున్నంగి హనుమయ్యగారు, బొప్పూరి పొలయ్యగారు, కాటెపోగు జానయ్యగారు, శేషం జానయ్యగారు, పందిటి మత్తయ్య గారల సేవా ఫలితంగా ఆ నాడు కేవలం తొమ్మిది మంది పాస్టర్లు, పదహారు సంఘాలుగా నున్న కంభం పొల సమాజము నేడు 42 సంఘాలు 45 మంది పాస్టర్లతో

**తరువాయిభాగం 19వ పేజిలో**

సాక్ష్యము

# ప్రయాణంలో ఓ మజిలి

మే-5-2010 కర్నూలులోని నా స్నేహితుడు కొదమల ఆర్థర్ ప్రసన్న కుమార్ కుమారుడు ఐజెక్ బ్లెస్సింగ్ టన్ యొక్క వివాహమునకు- 4వ తేది ఒంగోలులో 10 గంటలకు కర్నూలు బస్ ఎక్కాను. తెల్లవారి 4గంటలకు కర్నూలు చేరాను. వివాహము అయిన తర్వాత సహోదరుడు జడ్.సి.దేవదానంగారి ఇంటికి వెళ్ళాను. వారు ప్రయాణమునకు భార్యతో కలసి సిద్ధపడియున్నారు. ఆయన సాదరముగా నన్ను ఆహ్వానించి - 200 కిలోమీటర్ల దూరం ప్రయాణం. కారు సిద్ధపడి ఉన్నది. మీరు కూడా రండి - అన్నారు.

తుంగభద్ర ఆర్. యస్. వద్ద "జ్యోతి ఆశ్రమము" ఉన్నది. ఆశ్రమ స్థాపకురాలు నిర్వాకురాలైన ముత్తులక్ష్మి గారి జన్మదినమున ఆమెను అభినందించి, క్రొత్తగా నిర్మించిన శరణాలయ విస్తరణ భవనము ప్రారంభిస్తాము అన్నారు. అంతలో శరణాలయము గౌరవ కార్యదర్శి శ్రీ.పి.యోసేపుగారు ఆయన సతీమణి, కుమార్తె వచ్చారు. అందరం కలసి కారులో మూడుగంటల ప్రయాణం చేసి జ్యోతిఆశ్రమము చేరాము. వెంటనే ప్రార్ధన కూటము ప్రారంభమయింది. నూతన భవనమును జడ్.సి. దేవదానంగారు ప్రారంభించారు.

ఈ కార్యక్రమమునకు బొంబాయి నగరం నుండి కొందరు వచ్చారు. వీరు ఎందుకు వచ్చారు? అని అడిగాను. శరణాలయము స్థాపించిన ముత్తులక్ష్మిగారి పితరులు బొంబాయి వాస్తవ్యులు. లక్ష్మిగారి తాతగారు కూడ అనాధగా పెరిగారు. లక్ష్మిగారికి తన తొమ్మిదవ సంవత్సరములో యేసుప్రభువుని దర్శనము కలిగినది. తన ఎనిమిదవ సంవత్సరమున మదర్ తెరిస్సాతో పరిచయము కలిగినది. తన పదకొండవ సంవత్సరమున ప్రభువు సేవకై తన జీవితాన్ని అంకితము చేసికొని - అప్పటి నుండి ప్రభువు సేవలో ఉండి వివాహము చేసుకోలేదు.

ఆ శరణాలయములో దాదాపు 60మంది - అన్ని వయస్సులవాళ్ళు, వృద్ధులు, యౌవ్వనులు ఉన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుచున్న యౌవ్వనుడు, కాన్పు కొరకై వేచి ఉన్న ఓ యౌవ్వనురాలు ఉన్నారు. నేను ప్రార్ధన కూటములో వెనకవైపున కూర్చున్నాను. జడ్.సి. గారు నన్ను వేదిక మీదకు రమ్మని ఆహ్వానించారు. నేను రానన్నాను. కాని వారి బలవంతము మీద వేదిక దగ్గరకు వెళ్ళినప్పుడు ఆరుగురు - అయిదు సంవత్సరములలోపు వయస్సున్న పిల్లలు పండుకొని నిద్రపోతున్నారు. వారిని చూడగానే - వారి తల్లిగా పిలువబడుచున్న - ముత్తులక్ష్మి గారి సేవ నా కండ్లను చెమర్చచేశాయి.

ముత్తులక్ష్మి గారు సన్నగా చురుకుగా ఉన్నారు. ఆమెకు ఈ రోజుతో 62 సంవత్సరాలు నిండినాయి. ఆమె మాట్లాడుతూ యేసుప్రభువు నా భర్త - ఇది నా కుటుంబము. ఈ కుటుంబము భాధ్యత ఇంటి యజమానునిదే అని అన్నారు. సాయంకాలం 5 గంటలకు అందరు కలసి "కోఫిజి" అనే గ్రామమునకు వచ్చాము. అక్కడ చుట్టు నాపరాళ్ళు నిలబెట్టిన కాంపౌండు వాల్‌తో చిన్న ఆశ్రమము తయారవుచున్నది. అక్కడ ప్రార్ధన కూటము మొదలైనది. జడ్.సి. గారు వాక్యము చెప్పారు.

ముత్తులక్ష్మి గారు మాట్లాడుతు - ఇంతకాలం తుంగబద్ర ఆర్.యస్.లో శరణాలయము నడిపించాను. ఇప్పుడు ప్రభువు నన్ను ఇక్కడ వికలాంగుల కొరకైన ఈ ఆశ్రమమును నడిపించమంటున్నారు. ప్రభువు చిత్తమైతే

వచ్చే సంవత్సరం నా జన్మదిన ప్రార్థన కూటమును ఈ వికలాంగులదైన శరణాలయములో నడిపిస్తాము అన్నారు.

ఇక్కడ సాయంకాలం 6.30 అయినది. మా ఎదుట 200 కి.లో. ప్రయాణం ఉన్నది. కర్నూలు తర్వాత మరలా ఒంగోలు ప్రయాణం. కారులో – జడ్.సి.గారు నాప్రక్కన కూర్చున్నారు. మేము ప్రయాణం చేస్తున్న – క్రూయిజర్ – కారు విశాలమయింది. మీకు జ్యోతి ఆశ్రమము – ఎలా పరిచయము అయినది అని అడిగాను.

నేను నర్సరావుపేటలో హ్యాండ్స్ ఫర్ కంపాషన్‌తో సంబంధము కలిగి ఉన్నప్పుడు ఈ జ్యోతి ఆశ్రమము గౌరవ కార్యదర్శి యోసేపుగారు – ప్రభువు మీద విశ్వాసముతో నడుపబడుచున్న జ్యోతి ఆశ్రమమును గురించి చాల విషయాలు చెప్పుచుండేవారు. ఆయన బి.యస్.యన్.యల్ లో పనిచేస్తూనే ఈ శరణాలయము విషయంలో శ్రద్ధ కలిగి ఉన్నారు.

ఒక రోజు నేను వారితో కలసి తుంగభద్ర ఆర్.యస్. వెళ్ళాను. ఆశ్రమ బిల్డింగ్ ఇప్పుడున్నట్లుగా లేదు అందువలన ఆడపిల్లలకు మరుగుదొడ్లు కట్టించి నీటి వసతికై నేను ప్రేరేపించబడి బోరింగు ఒకటి అక్కడ వేయించాను. మరలా ఒకసారి అక్కడికి వెళ్ళినప్పుడు – వారికి మూడు రూములే ఉన్నవి. కాని రూముల ముందు వరండా లేదు. ఎండ లోపలికి వస్తుంది. యోసేపుగారు – మరి కొందరు మిత్రులం కలసి మాట్లాడుకుంటున్నప్పుడు రూముల ముందు వరండా కట్టాలనే ఆలోచన వచ్చింది. ఆశ్రమము దగ్గరలో రైల్వే – సిమెంటు స్లీపర్సు తయారు చేస్తున్నారు. నేను ముత్తులక్ష్మి గారితో మీకు కూడా మాతో రండి వారిని కూడ సహాయం అడుగుదాము అన్నాను. అందుకు ఆమె నేను ఎవరిని ఏమి అడుగలేదు. దేవుడే ఇస్తాడు మీరు వెళ్తే వెళ్ళండి అన్నారు. మేము ముగ్గురం ఆ స్లీపర్ల పోసే వారి ఆఫీసుకు వెళ్ళాం – అప్పుడే కరంటు పోయింది. ఎ.సి. పనిచెయ్యనందు వల్ల దాని యజమాని బయటకు వచ్చారు. మేము నోరు విప్పి వారిని ఏమి అడుగక ముందే ఆయన మీరు ఆశ్రమానికి ఏదైనా సహాయం చెయ్యలంటే నేను మీకు కావలసిన ఇసుక, కంకర ఉచితంగా ఇస్తాను అన్నారు. మేము ఆశ్చర్యపోయాము వరండా కట్టాలని యోచిస్తున్నాము అని చెప్పాము. అందుకు ఆయన మీకు ఎంత సిమెంటు కావాలో అంతా ఫాక్టరీ వద్ద మాకిచ్చే ధరకే – ట్రాన్సిపోర్సు ఖర్చులు లేకుండా ఇస్తాను అన్నారు.

ఆ రోజుల్లో నేను ఆల్ ఇండియా కౌన్సిల్‌ఫర్ క్రిస్టియన్ చర్చస్‌కి ట్రెజరర్‌గా నాగపూర్ వెళ్ళాను. అక్కడ కౌన్సిల్‌లో ఈ శరణాలయమునకు ఏమైనా సహాయం చేయగలమా? అని అడిగాను. ఓ అప్లికేషన్ ఇవ్వండి అన్నాను. వెంటనే యోసేపుగారికి కర్నూలు ఫోనుచేసి కొరియర్‌లో అప్లికేషన్ తెప్పించి 30,000 రూపాయలు సహాయం పొందాను. మొత్తం ఒక లక్ష ఇరవై వేల రూపాయలతో ఇప్పుడున్న శరణాలయం రూపొందించాను అన్నారు.

ఒక రోజు శరణాలయంలో రెండు కేజిలు బియ్యం మాత్రం ఉన్నవి. వాటిని గంజి కాచి 46 మందికి భోజనం అనిపించారు. గంజి తాగి సాయంకాలం బోజనానికి మాంసంకావాలని పిల్లలు దేవుని ప్రార్థించారు. బొంబాయి నుండి సాయంకాలం ఓ రైలు వస్తుంది. తుంగభద్ర స్టేషన్‌లో ఒక్క నిమిషం ఆగుతుంది. ఆ బండి వచ్చి – స్టేషన్‌లో ఉన్న హోటల్ వారికి 42 పాకెట్లు మటన్ బిర్యాని ఇచ్చి జ్యోతి శరణాలయంకి పంపించండి అని చెప్పి వెళ్ళారు. రైల్వేవాళ్ళు వెంటనే ఆశ్రమానికి పంపించారు.

శరణాలయము దగ్గరలో ఐ.పి.సి. వారు ఉన్నారు. ఓ సాయంకాలం వారి మీటింగ్ క్యాన్సిల్

**తరువాయిభాగం 23 వ పేజిలో**

సీరియల్

# సువార్తలలోని యేసు కథ

100

సమాజమందిర యాజకుని అరుపులతో జన మంతా అతని వైపు తిరిగారు – ఒక్క క్షణం మాత్రమే – వెంటనే యేసు వైపు తిరిగారు. యేసు స్వస్థపరచబడిన స్త్రీతో ఏదో మాట్లాడుతూ – యాజకునివైపు చూచాడు. యాజకుని మాటలకు ఔనన్నట్లు తలలూగిస్తున్న శాస్తులను, పరిసయ్యులను చూచాడు. కొంచెం కోపం, కొంచెం దిగులుగా – వేషధారులారా! అని మరలా యాజకునివైపు చూస్తూ – విశ్రాంతి రోజున మీ ఎద్దును, గాడిదను కొట్టము నుండి విప్పుకొని వెళ్ళి నీళ్ళు త్రాగించరా? అని స్వస్థ పరచబడిన ఆమెను చూస్తూ – ఈమె అబ్రాహాము కుమార్తె పద్దెనిమిది సంవత్సరాలు సాతానుడు ఈమెను తన ఆధీనములో ఉంచుకొన్నాడు. మరి ఈమెకు విశ్రాంతి రోజు ఆ భంధం నుండి విముక్తి కలిగించనవసరం లేదంటారా? అన్నాడు. వెంటనే ప్రజలు అంతా సంతోషంతో అరచారు. కొందరు యాజకుల వైపు, శాస్త్రులవైపు హేళనగా చూసారు. యాజకుడు సిగ్గుపడినట్లుగా ప్రక్కకుపోయాడు. అతని అనుచరులు అతనితో ప్రక్కకి వెళ్ళారు.

యేసు ప్రజలవైపు చూచి దేవుని రాజ్యం ఏ విధంగా ఉంటుంది? దాన్ని దేనితో పోల్చాలి? అని ఆగాడు అందరిని చూస్తూ – అది ఒక ఆవగింజ లాంటిది. దాన్ని ఒకడు తన తోటలో నాటాడు, అది పెరిగి, చెట్టయింది. ఆకాశంలో ఎగిరే పక్షులు దాని కొమ్మల మీద వ్రాలాయి అన్నాడు.

అంటే ఇప్పుడు ప్రభువు చేసిన పని చిన్న ఆవగింజ పోలినది. ముందుకు ఈ విత్తనం పెద్ద చెట్టు అవుతుంది. అంతే కదూ అన్నాడు యాకోబు పేతురుతో.

అంతలో – దేవుని రాజ్యాన్ని దేనితో పోల్చాలి? అని – అది రొట్టె తయారు చెయ్యటాని అందులో కలిపే పులుపు (చేమిరి లేద యీస్ట్) లాంటిది. ఒక స్త్రీ ఆ పులుపును మూడు కుంచాల (ఆరు కేజిల) పిండిలో పెట్టి పిండి అంతా పులిసే దాక ఉంచింది అన్నాడు.

ఈ సారి పేతురు – అంటే ఎమైనా పిండిలో కొంచెం పులుపు పెట్టితే తెల్లవారేటప్పటికి ఆ పిండంత పులిసిపోయినట్లు ప్రభువు మాటలు పని చేస్తాయని అర్థం కదా! అన్నాడు యాకోబుతో. అంటే దేవుని వాక్యము మనం చెప్పటం పులిపిండిని పిండిలో పెట్టటం. మనం ఇంక ఏమి చెయ్యనవసరం లేదు. ఆ పులుపు తన పని చేసుకొనిపోతుంది. మనం దేవుని వాక్యాన్ని చెప్పటమే – ఆ వాక్యానికున్న శక్తి నిదానంగా మనుష్యుల హృదయాలలో పని ప్రారంభించి మనుష్యుల జీవితాలను మార్చుతుంది అన్నాడు.

క్రీస్తుపూర్వం 336 అలగ్జాండార్ చనిపోయిన తర్వాత తను సంపాదించిన సామ్రాజ్యాన్ని అతని సైన్యాధి పతులు మూడు రాజ్యాలుగా – అంటే టోలమీస్ (ఈజిప్టు) రోమా – (మానిదోనియా) సెల్యూసిడ్ పంచుకొన్నారు. ఈ ముగ్గురు వారి వారి రాజ్యాలను బలపరచుకోవటానికి వారిలో వారు యుద్ధాలు చేసికొనేటప్పుడు వారి ముగ్గురికి మధ్యలో ఉన్న యెరూషలేము (యూదా) రాజ్యము చిక్కుల్లో పడుతుండేది.

ఈజిప్టు వాళ్ళు కాని, రోమీయులు కాని యూదా మతము జోలికి పోలేదు. అయితే సెల్యూసిడ్ వంశమువారు బలోపేతులై పాలస్తీనాని లోబరుచుకొనిన తర్వాత – అంటోనికస్ ఎఫిఫ్రానస్ – యెరూషలేము దేవాలయములో బలిపీఠము మీద పందిని – బలిగా చేసి యూదా మతస్తులను బహుఘోరముగా మానసికచింతకులోను చేశాడు. అంతే కాక సున్నతిని – నిషేధించి పాతనిబంధన ప్రతులను తగుల బెట్టించాడు.

పాలస్తీనాలో మోడియా అనే చోట యాజకుడైన మత్తియాస్ ఇందుకు ఎదురు తిరిగాడు. అక్కడకు వచ్చిన రాజ దూతలను చంపి – తన అయిదుగురు కుమారులు జాన్, సైమన్, ఎలియజరు, జోనాతాను, యూదాలతో కొండలలోనికి పారిపోయి అంటియోనస్ సైన్యముతో

"గొరిల్లా" యుద్ధము ప్రారంభించాడు. చాలకాలం ఈ విధముగా యుద్ధాలు జరిగినవి.

చివరికి మత్తియాస్ అతని కుమారులు మెక్కబీస్ సామ్రాజ్యాని యెరూషలేములో స్థాపించారు. క్రీస్తుపూర్వం 164లో "యూదా మెక్కబీస్" దేవాలయాన్ని శుద్ధి చేశాడు. మన క్యాలెండరు ప్రకారం డిసెంబర్ 20 - 27 తేది వరకు ఎనిమిది రోజులు ఈ పండుగను యూదులు జరుపు కొంటారు.

ఈ పండుగ యూదులకు చాల సంతోషకరమైన పండుగ. ఎనిమిది రోజులు జరుపుకొంటారు. దైవ గ్రంధాన్ని (హిల్లాలు) ఆలయములోనే కాక ఇండ్లలో కూడ చదువుతారు. మొదటఈ పండుగ ప్రారంభించినప్పుడు కల్తీ లేని నూనె దొరికినంత వరకు దీపములో పోసి ఆలయ ప్రాంగణంలో పెట్టారు. ఆశ్చర్యముగా నూనె మొత్తం ఎనిమిది రోజులు వెలిగింది. అందువలన ఈ పండుగను ఎనిమిది రోజులు జరుపుకొవటం ప్రారంభించారు.

పర్ణశాలల పండుగవలెనే ఈ పండుగ కూడ మానవులు దేవుని వలన పొందె జయమును సూచిస్తూ మెస్సయ్య రాకను బయలుపరుస్తుంది.

యేసు ఈ పండుగకు తన శిష్యులతో వచ్చాడు.

# యేసు ప్రభువు మాదిరి

1. పరిచర్య చేయుటలో ఆయన మనకు మాదిరియై యున్నారు.
2. శ్రమపడుటలో ఆయన మనకు మాదిరియై యున్నారు.
3. క్షమించుటయందు మనకు మాదిరియై యున్నారు.

(ఏ) తన్ను తాను తగ్గించుకున్నారు.

(బి) తన్ను తాను రిక్తునిగా చేసికొన్నారు.

4. ప్రేమను పంచుటలో మాదిరియై యున్నారు.

**సేవరణ**

**డి. అబ్రహాం శామ్యూల్‌శర్మ.**
**రీటైర్డు రైల్వే చీఫ్ కంట్రోలర్.**
**నిడుబ్రోలు.**

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**



## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో**

**99 0 88 22 365 ( days )**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# 'మదర్'కు అమెరికా కానుక

మదర్ తెరిసా శతజయింతి సందర్భంగా అమెరికా పోస్టల్ శాఖ ఆమె పేరిట ఒక ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేయనుంది. ఈ స్టాంపులను ఆమె నూరవ పుట్టిన రోజైన 2010 ఆగష్టు 26 నుంచి విక్రయిస్తారు. ఈ మేరకు అమెరికా పోస్టల్ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ... "భారతదేశానికి చెందిన పేదలు, రోగుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మదర్ తెరిసా 1979లో నోబెల్ శాంతి బహుమతి పొందారు. ఆమెకు గౌరవ సూచకంగా ఆమె పుట్టిన రోజైన ఆగష్టు 26న ఒక స్టాంపును విక్రయించబోతున్నాం" అని పేర్కొంది.

"ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును." యోహాను 12 : 26

# మతం మార్చుకున్న హిందువులను వెనక్కు ఆహ్వానించాలి.

బలవంతపు మతమార్పిడులను అనుమతించరాదని, వాటిని నియంత్రించాలని, మతం మార్చుకున్న హిందువులను మళ్లీ వెనక్కి ఆహ్వానించాలని హైదరాబాదు ఇమేజ్ గార్డెన్స్‌లో మూడు రోజులు జరిగిన హిందూ ధర్మాచార్య సభలో పరమాత్మానంద సరస్వతి అన్నారు.

("ప్రభువునందు పిలువబడిన దాసుడు ప్రభువు వలన స్వాతంత్ర్యము పొందినవాడు. ఆ ప్రకారమే స్వతంత్రుడైయుండి పిలువబడినవాడు క్రీస్తు దాసుడు. మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మనుష్యుడును ఏ స్థితిలో పిలువబడునో ఆ స్థితిలోనే దేవునితో సహవాసము కలిగి ఉండవలెను. 1కొరింథీ 7 : 22 - 24) సేకరణ ది సొల్యూషన్..

# కొంధమాల్ కేసుల్లో పది మందికి జైలు

ఒరిస్సాలోని కొంధొమాల్ క్రైస్తవ గృహదహనాల కేసుల్లో పది మంది దోషులకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ అక్కడి రెండు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు తీర్పు చెప్పాయి. ఒరిస్సా కొంధొమాల్ జిల్లాలోని బెడినాజులో క్రైస్తవుల ఇళ్లను తగలబెట్టిన కేసులో ఐదుగురికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. కీర్తిగూడలో ఇదే నేరం చేసిన మరో ఐదుగురికి మూడేళ్ల జైలు శిక్ష పడింది.

2008 ఆగష్టులో జరిగిన విశ్వహిందూ పరిషత్ నాయకుడు స్వామి లక్ష్మణానంద సరస్వతి హత్యకు క్రైస్తవులే కారణమన్న నెపంతో దుండగులు వారి ఇళ్లను, చర్చిలను పెద్ద సంఖ్యలో తగలబెట్టారు. ఆ సమయంలో జరిగిన ఘర్షణల్లో మొత్తం 38 మంది మృతి చెందారు. అయితే సరస్వతిని తామే చంపామని మావోయిస్టులు తెలిపారు.

"న్యాయవిమర్శలో దుష్టులును నీతిమంతుల సభలో పాపులను నిలువరు." కీర్తనలు 1 : 5.

# North East West South వార్తలు

## సోమాలియాలో క్రైస్తవుని నాయకుని హత్య

మే 4 , ముడగ్ :- సోమాలియాలోని ముడగ్ ప్రాంతంలోని క్సరార్‌డీర్‌లో నివశించె 57 సంవత్సరాల యూసఫ్ అలి నూర్ అనె క్రైస్తవ సంఘనాయకుడిని అల్ - షబాబ్ అనే ఇస్లామిక్ తీవ్రవాద సంస్థ సభ్యులు హత్య చేశారు.

వివరాలు పరిశీలిస్తె ఆల్‌ఖైద అనుభంద తీవ్రవాద సంస్థ అల్ - షబాబ్ సోమాలియాలో క్రైస్తవ్యాన్ని తుడిచివేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలియవచ్చింది. దీనిలో భాగంగా గడచిన నెలల్లో అనేకమంది క్రైస్తవులు తీవ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. మే 4న సాయుధులైన తీవ్రవాదులు దాడి చేసి సంఘనాయకునిగా , స్థానిక ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న యూసఫ్ అలి నూర్ పై అతి సమీపంలో నుండి కాల్పులు జరిపారు. యూసఫ్‌కు ఒక భార్య 3 పిల్లలు ఉన్నారు.

## ఇరాన్‌లో డానియేల్ షహ్రి విడుదల

మే 7 , ఇరాన్ :- ముస్లిం మత విశ్వాసాలకు వ్యతిరేఖంగా ముద్రణ సాగించాడన్న తప్పడు అభియోగంపై ఫార్సి క్రిస్టియన్ న్యూస్ నెట్‌వర్క్ ( FCNN ) లో పనిచేస్తున్న 19 సంవత్సరాల డానియేల్ షహ్రిని ఏప్రిల్ 11న అరెస్ట్ చేశారు.

అయితె సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో ముస్లిం మత విశ్వాసాలకు వ్యతిరేఖంగా ముద్రణ సాగించాడన్న అభియోగాన్ని వెనక్కు తీసుకున్న ఇరాన్ ప్రభుత్వం గృహ సంఘాలు , మరియు క్రైస్తవ మత విశ్వాసాల ప్రకటన అనె అభియోగాలపై చార్జిషీటు దాఖలు చేసింది. ఏప్రిల్ చివరి వారంలో బెయిల్‌పై డానియ్ల్ షహ్రి బెయిల్‌పై విడుదలైనట్లుగా FCNN తెలియపరచింది.